

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 29 | నవంబర్ | 2025 | పేజీలు : 22


## మేడారం అభివృద్ధి పనులు నాణ్యతతో
# పారదర్శకంగా చేపట్టాలి

భక్తులకు ఇబ్బందుల రావద్దు

పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలు డిసెంబర్ నెల 4 తేది లోగ పూర్తి చేయాలి

మంత్రులు పొంగులేటి, సీతక్క, సురేఖ. అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్న మంత్రులు



తాడ్వాయి నవంబర్ 28మేజర్ న్యూస్ సూర్య : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. కనుక సమ్మక్క మిగతా 2లో..




# అనుభవం స్పష్టత ఇస్తుంది

దయ, వినయం, న్యాయం వంటి విలువలే నిజమైన మేధస్సు

మైక్రాన్ ఇండియా ఎండి ఆనంద్ రాంమూర్తి

డిఆర్ డిఓ లో సేవలందిస్తున్న డైరెక్టర్ జనరల్స్ లో ఇద్దరు నిట్ వరంగల్ పూర్వ విద్యార్థులే

డిఆర్‌డిఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి. కమత్

హనుమకొండ, నవంబర్ 28, మేజర్ న్యూస్: చురుకు గా ఉండండి , ద యతో ఉండండి , అనుభవం స్పష్టత ఇస్తుందని మైక్రాన్, టెక్నాలజీ ఆపరేషన్స్ ఇండియా ఎల్ ఎల్ పి ఉపాధ్యక్షులు , మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ రామమూర్తి అన్నారు. శుక్రవారం వరంగల్ నిట్ లో 23వ పట్టభద్రుల సమావేశం ఘనంగా నిర్వహించారు. సమావేశానికి ముఖ్య మిగతా 2లో..

## పురుగుల మందుతో రోడ్డు పై బైఠాయించిన మర్రివానిగూడెం రైతులు

కలెక్టర్ ఐటిడిఎపిఓ వెంటనేతమ వద్దకు రావాలని డిమాండ్


7 లో

## నేడు వరంగల్ కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాక


5 లో

## కోటగుళ్లను సందర్శించిన అమెరికన్ దేశస్థుడు


2 లో

## ఏసీబీకి చిక్కిన పెద్దవంగర ఎమ్మార్వో మహేందర్

- 15 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిన తహసిల్దార్,
- ఏసీబీ అదుపులో ఎమ్మార్వో,


2 లో

## అధిక వర్షాలు, గులాబీ పురుగుతో
# పత్తి రైతు కుదేలు

తెల్లబోతున్న తెల్ల బంగారం

ప్రత్యామ్నాయ పంటలపై చూపు

మొక్కజొన్న సాగుకు రైతుల మొగ్గు

2 లో



# మేడారం అభివృద్ధి పనులు నాణ్యతతో పారదర్శకంగా చేపట్టాలి



## ఆయకట్టు నీటి పారుదల ఆపండి

### పంట కోత దశలో నీరు విడుదల పై రైతుల ఆగ్రహం



మల్హార్,నవంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని బొగ్గుల వాగు ప్రాజెక్ట్ కాలువ ద్వారా భారీ స్థాయిలో నీరు రావడంతో ఆయకట్టు కింద సాగు చేస్తున్న రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎడ్లపల్లి శివారు ప్రాంత రైతుల పంట పొలాల్లో భారీ స్థాయిలో బొగ్గుల వాగు ప్రాజెక్టు కాలువ నీరు చేరుతుండటంతో రైతులు పొలాలు కోయడం వీలు కావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలు ఎండి పోయే దశలో నీరు వదలకుండా ఇప్పుడు పంట కోత దశలో నీరు వదలడం ఎంత వరకు సమంజసం అని రైతులు ప్రశ్నిస్తున్నారు. వరి కోతల సమయం కావడం వల్ల ఉన్నత అధికారులు స్పందించి కాలువ నీరు బంద్ చేయాలని రైతులు కోరుతున్నారు.

## కోటగుళ్లను సందర్శించిన అమెరికన్ దేశస్థుడు

గణపురం రూరల్ నవంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య :ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను శుక్రవారం అమెరికా దేశానికి చెందిన స్టర్ట్ ఫ్రీమాన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ శిల్ప సంపదను ఫోటోలు వీడియోలు చిత్రీకరి ంచుకున్నారు. ఆలయ విశిష్టతను అర్చకులు జూలపల్లి నాగరాజు ఆయనకు వివరించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఏసీబీకి చిక్కిన పెద్దవంగర ఎమ్మార్వో మహేందర్



పెద్దవంగర నవంబర్ 28: (సూర్య న్యూస్ ): మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల తాహాసిల్దార్ మహేందర్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ డిఎస్పి సాంబయ్య రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ డిఎస్పి సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం పెద్దవంగర మండలంలోని పోచంపల్లి గ్రామం పడమటి తండాకు చెందిన వ్యవసాయ రైతు భూక్య బాలు తన తండ్రి అయినా భూక్య స్వామి ఇటీవల మరణించగా తండ్రి పేరు మీద ఉన్నటువంటి 3:09 గుంటల వ్యవసాయ భూమిని తన పేరు మీదికి మార్చడం కోసం స్థానిక ఎమ్మార్వో మహేందర్ ను కలువగా డబ్బులను డిమాండ్ చేయగా దానితో ఏసీబీ అధికారులను సంప్రదించగా శుక్రవారం 15 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని తెలిపారు. ఎమ్మార్వో మహేందర్ ను అదుపులోకి తీసుకున్నామని చట్ట ప్రకారం ముందుకు వెళ్తామని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి..

సారలమ్మ మహా జాతరను పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం మాస్టర్ ప్లాన్ తో చేపట్టబోయే ఆదివాసి ఆరాధ్యా దైవాలు పగిడిద్దరాజు ,గోవిందరాజుల గద్దె ల నిర్మాణం పనులు డిసెంబర్ నెల 4వ తేదీ లోపు పూర్తి చేసి ఆరోజు న భక్తులు పునః నిర్మాణ చేసిన గద్దెలపై మొక్కులు చెల్లించుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,పంచాయతీరాజ్



గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ,మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, సీఎం ప్రత్యేక కార్యదర్శి శ్రీనివాస రాజు లు ఆకస్మికంగా శుక్రవారం మేడారం సందర్శించారు. అమ్మవార్లకు ఆదివాసి ఆచార సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి కానుకలు చెల్లించారు.అనంతరం అమ్మవార్ల ఆవరణలో మాస్టర్ తో చేపడుతున్న పనులను పరిశీలించి ఎంత కాలంలో పూర్తి చేస్తారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. జాతర ముందు ఉన్నప్పటికీ భక్తుల రాక కొనసాగుతుందని అన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రోడ్ల అభివృద్ధి పనులు, జంపన్న వాగు లో చేపడుతున్న పనులన్నీ సకాలంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఎన్ సి మోహన్ నాయక్ ,ఈఓ వీరస్వామి,వివిధ శాఖల





ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు, పూజారులు, దేవాదాయ శాఖ అధికారులు తదితరులున్నారు.





## అధిక వర్షాలు, గులాబీ పురుగుతో పత్తి రైతు కుదేలు

చిట్యాల, నవంబర్ 28 మేజర్ న్యూస్: సిరులు కురిపిస్తుందనుకున్న తెల్ల బంగారం దిగుబడి లేక పోవడంతో రైతులు ప్రత్యామ్నా పంటలపై మొగ్గు చూపుతున్నారు. పత్తి పంట సాగు చేసినప్పటి నుండి అధిక వర్షాలతో నష్టపోతే పంట చేతి కొచ్చే సమయానికి గులాబీ పురుగు సోకడంతో దిగుబడులు రాక రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో మండలం లోని పలు గ్రామాలలో రైతులు సాగు చేస్తున్న పత్తి పంటను తొలగించి ట్రాక్టర్ల సహాయంతో ప్రత్యామ్నాయ పంట అయిన మొక్కజొన్న, కొందరు రైతులు కూరగాయల సాగుపై మొగ్గు చూపుతున్నారు. మండలంలో సుమారు 80 శాతం మంది రైతన్నలు తమ పత్తి పంటలను పూర్తిగా తొలగించి మొక్కజొన్న విత్తనాలు నాటుతున్నారు. చిట్యాల మండల వ్యాప్తంగా సుమారు 17 వేల ఎకరాలు పత్తి





పంట సాగు చేసినట్లుగా అధికారులు ధృవీకరిస్తున్నారు. వాతావరణ పరిస్థితులు, అదనకు దొరకని యూరియాతో దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. దీంతో రైతన్నలకు పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితులు క్షేత్ర స్థాయిలో నెలకొన్నాయి. మరో పక్క సిసిఐ కోనుగోలు కేంద్రాల్లో తేమ శాతం, నాణ్యత వంటి కొరివి లతో వచ్చిన పత్తి పంటను విక్రయించుకోవడానికి రైతన్నలు తీవ్ర అవస్థలకు లోనవుతున్నారు. కపాస్ కిసాన్ యాపు ద్వారా అవగాహన లేక పోవడంతో స్లాట్ బుకింగ్ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీంతో విసుకు చెందిన రైతన్నలు యాసంగి సీజన్లో మొక్కజొన్న సాగుకు ఉపక్రమించారు. పత్తి పంటలను తొలగించి మొక్కజొన్నలను కూలీల సాయంతో సీడ్ సాగు చేసే రైతులు యంత్రాలతో నాటుతున్నారు.

# ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తాం
### జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్





గణపురం రూరల్, నవంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు గాంధీ నగర్ గ్రామంలో ఎన్నికల నామినేషన్ కేంద్రాలను ఎస్పి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలపై కఠిన పర్యవేక్షణ ఉంటుందని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామనినిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదని ఎస్పీ అన్నారు నామినేషన్ కేంద్రాల్లో విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ, నామినేషన్ ప్రక్రియ నిష్పక్షపాతంగా శాంతియుతంగా సాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజలకు భరోసా కల్పించే వాతావరణం సృష్టించడం ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతని స్పష్టంచేశారు. ఎన్నికల్లో శాంతిభద్రతలను కాపాడటంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదని ఎన్నికల ప్రక్రియను భంగపరిచే ప్రయత్నం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పేట్రోలింగ్ క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు ఎస్పీ తెలిపారు. అలాగే, ఎన్నికల నేపథ్యంలో అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి ఘటనలు ఎక్కడైనా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి గణపురం సిఐ కరుణాకర్ రావు ఎంపీడీవో భాస్కర్. ఎస్ఐ రేఖ అశోక్ తదితరులు ఉన్నారు.

# వేస్ట్ వస్తువులతో ఆదాయాన్ని సంపాదించాలి

### రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్‌బి. విద్యాసాగర్

ములుగు టౌన్,నవంబర్ 28: (మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్జిసి ములుగు జిల్లా పరిధిలో బాలికల ఉన్నత పాఠశాల ములుగు నందు 'వేస్ట్ టూ వెల్త్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి సుమారుగా 30 పాఠశాలలు వేస్ట్ పదార్థాలతో పనికి వచ్చే, అలంకరణంగా ఉపయోగపడే,ఇంటిలో అలంకరణకు ఉపయోగపడే వస్తువులను తయారు చేసి ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు.ఈ కార్యక్రమమును ఉద్దేశించి రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బోస్కే విద్యాసాగర్ మాట్లాడుతూ మన పరిసరాలలో ఇంట్లో ఏర్పడే చెత్త నుండి వేస్ట్ నుండి ఉపయోగకరమైనటువంటి వస్తువులను తయారు చేసే, పర్యావరణాన్ని కాపాడాలని, పొల్యూషన్ ను తగ్గించి వేస్ట్ నుండి ఆదాయాన్ని సంపాదించవచ్చునని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్లో మొదటి బహుమతి బండారుపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులు, ద్వితీయ బహుమతిగా పస్రా ఉన్నత పాఠశాల విద్యార్థులు, తృతీయ బహుమతిగా ములుగు మైనారిటీ స్కూల్ విద్యార్థులు నగదు బహుమతులను పొందటం జరిగింది. వీటితో పాటు మూడు కన్సోలేషన్ బహుమతులను కెజీబీవీ తాడ్వాయి, జడ్పీహెచ్ఎస్ పత్తిపల్లి మరియు సాధన పాఠశాల విద్యార్థులు పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, స్థానిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి టీ పుష్ప, ఎఫ్ టి ఎస్ టి ములుగు జిల్లా అధ్యక్షులు సిరిప సతీష్ కుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతి రావు పూలే

గణపురం రూరల్, నవంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య:బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బహుజన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే అని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ అన్నారు. శుక్రవారం గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. భారతరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలేని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధన కోసం కృషి చేయడం జరిగిందని రాజేంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ముప్పిడి శంకర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు దూడపాక పున్నం మండల నాయకులు రౌతు వెంకన్న చిలువేరు ఉదయాకర్ ఇంజపెల్లి రవికుమార్ బండి శీను మూల రఘు చిలువేరు విద్యాసాగర్ బండి రంజిత్ జన్నె రాజు తదితరులు పాల్గొన్నారు.





## ఎయిడ్స్ పై అవగాహన ముఖ్యం : డాక్టర్ దీప్తి

మహాముత్తారం, నవంబర్ 28 (మేజర్ న్యూస్ సూర్య): ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన ముఖ్యమని మహాముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ దీప్తి అన్నారు. శుక్రవారం కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో మహాదేవపూర్ ఐ సి టి సి, ఎస్ ఎస్ కె ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు, వ్యాప్తి విధానాలు, నివారణ చర్యలు, తదితర అంశాలపై ఐసీటీసీ కౌన్సిలర్ గాదె రమేష్ అవగాహన కల్పించారు. సంపూర్ణ సురక్ష కేంద్రం కార్యక్రమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ ప్రత్యేక అధికారిని పుణ్యవతి, ఉపాధ్యాయనీలు రమ్య, చైతన్య, ఎస్ ఎస్ కె ఔట్రీచ్ వసంత, ఎల్ టి రాధారావు రాజు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మ పూలే
### పూలే విగ్రహ చైర్మన్ విజయగిరి సమ్మయ్య



మల్హర్, నవంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేసిన బడుగు, బల హీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే అని కొయ్యూరు పూలే విగ్రహ కమిటీ చైర్మన్ విజయగిరి సమ్మయ్య నాయి అన్నారు. శుక్రవారం మహత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను మండలంలోని కొయ్యూర్ ప్రదాన సెంటర్ లో ఘనంగా నిర్వహించి మాట్లాడారు. పూలే అంటరాని తనాన్ని అసమానతలు లేని సమాజ నిర్మాణానికి పోరాటం చేశారని వారి జీవితం మొత్తం బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడుతూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లకావత్ సవేందర్, తాజోద్దీన్, బాద్రపు సమ్మయ్య, అక్కినవేని సమ్మయ్య, కటకం శ్రీనివాస్, మారుపాక శ్రీనివాస్, శంకర్ రావు, నరేష్, తిరుపతి, లచ్చయ్య, మల్లేష్, కమలోద్దీన్, ముకుందం, రవి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కల్లు గీత కార్మికులను ఆదుకోవాలి



స్టేషన్ ఘనపూర్, నవంబర్ 28,మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేటలో ఏర్పాటు చేసిన గర్జన మహాసభకు స్టేషన్ ఘనపూర్ అధ్యక్షుడు గట్టు ఉప్పలయ్యగౌడ్ ఆధ్వర్యంలో కల్లు గీత కార్మికులు శుక్రవారం తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మండల గౌరవాధ్యక్షుడు గట్టు రమేష్ గౌడ్ జెండా ఊపి సభకు వెళ్లే వాహనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.ప్రమాదంలో గాయపడిన,మృతి చెందిన గీత కార్మిక కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా అందజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి పులి శ్రీనివాస్,గట్టు శివ,ఇల్లందుల శ్రీను,తాళ్లపల్లి కుమార్,గట్టు రాజు, పొన్నం ఎల్లయ్య, మోడెం రాజేష్,శ్రీను, పులి రాములు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



గీసుగొండ నవంబర్ 28 మేజర్ న్యూ(సూర్య): త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నామినేషన్ల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా.సత్య శారద పరిశీలించారు.శుక్రవారం మండలంలోని కొనాయిమాకుల గ్రామ పంచాయతీ,మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను కలెక్టర్ సత్య శారద,అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,జడ్పీ సీఈవో రాంరెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్లు వేసే అభ్యర్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి,పకడ్బందీగా నామినేషన్ ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ రియాజుద్దీన్,ఎంపీడీఓ వి.కృష్ణవేణి, ఎంపిఓ పాక శ్రీనివాస్,ఎస్. ఐ కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రమాదాలను నివారించాలి జాగ్రత్త చర్యలు తీసుకోండి

### ఎన్ హెచ్ రోడ్ , ఫ్లై ఓవర్ ల మీద పక్కాగా లైటింగ్, హెచ్చరిక బోర్డు లను ఏర్పాటు చేయాలి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, నవంబర్ 28 ,మేజర్ న్యూస్ సూర్య: రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం రోడ్ ప్రమాదాల నివారణకు వివిధ శాఖల అధికారులు తీసుకోవలసిన చర్యల పైన సంబంధిత అధికారులతో కలెక్టర్ శుక్రవారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రివ్యూ నిర్వహించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారులపై జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు పోలీసు, రవాణా, జాతీయ రహదారుల శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. చాగల్ నుండి నిడిగొండ కి వెళ్ళేటప్పుడు తీసుకునే యూ టర్న్ వద్ద లైటింగ్, హెచ్చరిక బోర్డు లు , ఎన్ హెచ్ రోడ్ మధ్య లో గల డివైడర్ లలో లైటింగ్ అలాగే ఆర్ అండ్ బి అధికారులతో ఇన్స్పెక్షన్ చేసి యశ్వంత్ పూర్ జంక్షన్ వద్ద సర్వీస్ రోడ్ ను పెంచాలని, లైటింగ్ లేని చోట వాహనాలు పార్కింగ్ చేయకుండా చూడాలని తెలిపారు. ఎన్ హెచ్ 163 మీద ఆర్టీసీ వారు ప్రయాణికులు దిగేందుకు గాని, ఎక్కడానికి గాని బస్సులు ఆపకూడదని కలెక్టర్ వివిధ శాఖల అధికారులకు ఆదేశాలు జారీ జారీ చేశారు. రోడ్డు ప్రమాదాలు జరిగే వివిధ ప్రాంతాలలో ఏమేమి చేయాలో కలెక్టర్ క్షుణ్ణం గా చర్చించి పలు ఆదేశాలు జారీ చేశారు మళ్ళీ నిర్వహించే సమావేశం నాటికి వివిధ శాఖల అధికారులు వారి వారి శాఖ తరపున ఎలాంటి చర్యలు తీసుకున్నారో పూర్తి వివరాల తో నివేదికలను సమర్పించాలన్నారు. సమావేశం లో డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఆర్ అండ్ బి, ఎక్సైజ్, నేషనల్ హైవే, మున్సిపల్, ఆర్టీసీ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతం గా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్28,మేజర్ న్యూస్ (సూర్య): ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా నిర్వహించా లని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు తెలిపారు. శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లాలోని మండలాల ఎం.పి.డి.ఓ లు, తహసిల్దార్ లతో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు మూడు దశలలో నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడతలో గూడూరు, ఇనుగుర్తి, కేసముద్రం, మహబూబాబాద్, నెల్లికుదురు (5) మండలాల లోని 155 గ్రామపంచాయ తీలకు 1338 వార్డు లకు నేటి (ఈ నెల 27 తేదీ) నుండి నామినేషన్ ల ప్రక్రియ కొనసుగుతుందని డిసెంబర్ 11 గురువారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించి మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. 2.9.2025 ఫోటో ఎలాక్టోరల్ రోల్ ప్రకారం జిల్లాలోని 18 మండలాల్లో మొత్తం 5,56,780 మంది ఓటర్లు ఉండగా 2,73692 పురుషులు, 283064 మహిళలు, 24 ట్రాన్స్జెండార్స్ ఉన్నారని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కగా అమలయ్యేలా నోడల్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు.4932 బ్యాలెట్ బాక్స్ లను అందుబాటులో వుంచినట్లు అన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా పోలింగ్ మెటీరియల్ కిట్లుపంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణకు 1818 పి ఓ లు,2580 ఓ పి ఓ లను నియమించినట్లు తెలిపారు. మొదటి,రెండవ, మూడవ విడతలలో, పోలింగ్ జరిగే పోలింగ్ స్టేషన్ల లో సమస్యాత్మకమైన





గ్రామ పంచాయతీ ల్లోని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ తో పాటు మైక్రో అబ్జార్వర్లను నియమిస్తున్నట్లు తెలిపారు.ప్రతి మండలంలో క్లస్టర్ లను ఏర్పాటు చేశామని నామినేషన్ దాఖలాలు చేసే అభ్యర్థులు వారి క్లస్టర్ లో సూచించిన గ్రామపంచాయ తీలలో నామినేషన్ సమర్పించవచ్చని పేర్కొన్నారు.ఓటింగ్ ప్రక్రియ వెబ్ కాస్టింగ్ వీడియోగ్రఫీ ద్వారా రికార్డ్ చేయడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను పరిశీలించడానికి వ్యయ పరిశీలకులను కూడా సిద్ధం చేశామని , సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులు 5 వేల జనాభా కు పైగా ఉన్న గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థి 2 లక్షల 50 వేల రూపాయల వరకు వార్డ్ సభ్యులకు 50 వేల రూపాయలు, 5వేల జనాభా తక్కువగా ఉన్న గ్రామాలలో ఒక లక్ష 50 వేల రూపాయలు వార్డ్ సభ్యులు 30 వేల వరకు ఖర్చు చేసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. 24 ఫ్లైయింగ్ స్క్వాడ్ లు, జిల్లా సరిహద్దుల్లో (07) ఎస్ఎస్టి బృందాలను నియమించినట్లుతెలిపారు.ఎన్నికల అభ్యర్థులకు ప్రజలకు ఏమైనా సందేహాలు ఉంటే జిల్లా కేంద్రంలో , స్థానిక ఎంపీడీవో కార్యాలయాలలో హెల్ప్ లైన్ డెస్క్ లను ఏర్పాటు చేశామని వీటి ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.జిల్లాలో సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, ఎన్నికల నోడల్ అధికారులు జెడ్పిసిఓ పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, సిపిఓ శ్రీనివాస్, రెవెన్యూ డివిజనల్ అధికారి తొర్రూరు గణేష్, జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి, పిడి హౌసింగ్ హనుమానాయక్, మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి



### పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి

పరకాల ,నవంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించుకొని, కాంగ్రెస్ పార్టీ జెండాను గ్రామాలలో ఎగరవేయాలని పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల మండలంలోని అలియాబాద్, వెల్లంపల్లి గ్రామాలలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ అనేక సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే రీతిలో కృషి చేస్తున్నారని తెలిపారు. పరకాల నియోజకవర్గం లోని అన్ని మండలాలను అభివృద్ధి కోసమే పనిచేసే అభివృద్ధి ప్రధాత రేవూరి ప్రకాశ్ రెడ్డి అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ అన్ని వర్గాలకు కలుపుకొని రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అభివృద్ధి చేపడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పరకాల మండల సమన్వయ కమిటీ సభ్యులు నలుబోలు కిష్టయ్య, కొత్తపల్లి రవి, బొజ్జం రమేష్, అల్లం రఘు నారాయణ, దుగ్యాల రాజేశ్వరరావు, ఇనుగాల రమేష్, తక్కలపల్లి స్వర్ణలత జీవన్, పల్లెబోయిన శ్రీనివాస్, ఎఎంసి డైరెక్టర్ పెండ్యాల కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యం, విజేందర్ రెడ్డి, మహేందర్, శ్రీనివాస్, విజేందర్, పెండ్యాల రమేష్, అలియాబాద్, వెల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనుభవం స్పష్టత ఇస్తుంది






**దయ, వినయం, న్యాయం వంటి విలువలే నిజమైన మేధస్సు**

**మైక్రాన్ ఇండియా ఎండి ఆనంద్ రాంమూర్తి**

**డిఆర్ డిఓ లో సేవలందిస్తున్న డైరెక్టర్ జనరల్స్ లో ఇద్దరు నిట్ వరంగల్ పూర్వ విద్యార్థులే**

**డిఆర్‌డిఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి. కమత్**




మొదటి పేజీ తరువాయి..

అతిథులుగా మైక్రాన్ ఇండియా , మైక్రాన్ టెక్నాలజీ ఆపరేషన్స్ ఇండియా ఎల్ ఎల్ పి ఉపాధ్యక్షులు, మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ రామమూర్తి , రక్షణ పరిశోధన , అభివృద్ధి శాఖ కార్యదర్శి , డి ఆర్ డిఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి. కమాత్ లు హాజరైన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ రామమూర్తి మాట్లాడుతూ నాయకత్వ ప్రయాణంలో నేర్చుకున్న అనుభవాలను పంచుకున్నారు. విజయపథం సారాలుగా ఉండదని, అనిశ్చితిలో ముందుకు సాగడం నేర్చుకోవాలని సూచించారు. దయ, వినయం , న్యాయం వంటి విలువలే నిజమైన మేదస్సుని తెలిపారు. ఆసక్తిని పెంపొందించుకోవడం , మౌన నెట్ వర్కింగ్ , పోలికలను నివారించడం , ఏ 1 ని ఆవిష్కరణకు వేదికగా చూడాలని సూచించారు. చురుకుగా ఉండండి దయతో ఉండండి అనుభవం స్పష్టత ఇస్తుందని చెప్పారు. నిట్ డైరెక్టర్ సంస్థ యొక్క వారసత్వం, బలమైన విద్యా పర్యావరణం , జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో పెరుగుతున్న ప్రతిష్టను వివరించారు. అనంతరం రక్షణ పరిశోధన , అభివృద్ధి విభాగ కార్యదర్శి డిఆర్ డిఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కమత్ మాట్లాడుతూ తనకు ప్రదానం చేసిన ప్రతిష్టాత్మక డిగ్రీ డాక్టర్ ఆఫ్ సైన్స్ కు సంబంధించి నిట్ వరంగల్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్ సింధూర్ లో డి ఆర్ డిఓ చేసిన ముఖ్యమైన కృషిని ఆయన వివరించారు. ప్రస్తుతం డి ఆర్ డి ఓ లో సేవలందిస్తున్న డైరెక్టర్ జనరల్స్ లో ఇద్దరు నిట్ వరంగల్ పూర్వ విద్యార్థులని గుర్తు చేశారు. దేశ నిర్మాణంలో భాగస్వామలయ్యేందుకు నిట్ వరంగల్ విద్యార్థులు తమ ప్లేస్ మెంట్ అవకాశాలలో డి ఆర్ డిఓ ను ఒక ముఖ్య ఎంపికగా పరిగణించాలంటూ ఆయన కోరారు. అనంతరం 1913 మందికి పట్టాలు, 14 మందికి బంగారు పతకాలు అందచేశారు.





# నామినేషన్ల ప్రక్రియ లో పూర్తి పారదర్శకత పాటించాలి

**అభ్యర్థులకు సమాన అవకాశాలు కల్పించాలి**

**నేడు నామినేషన్ల చివరి రోజు ఏర్పాట్లు మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశాలు జారీ**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





రేగొండ, నవంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక సంస్థల ఎన్నికల తొలి విడత నామినేషన్ ప్రక్రియలో పూర్తి పారదర్శకతను పాటించాలని, అభ్యర్థులు ఎవరు వచ్చినా సమాన అవకాశం లభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులు ఆదేశించారు. శుక్రవారం రేగొండ మండలంలోని రేగొండ, గూడేపల్లి గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నామినేషన్ కేంద్రాల్లో క్రమశిక్షణ, శాంతియుత వాతావరణం తప్పనిసరిగా ఉండాలని, ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరించాలని సంబంధిత విభాగాలను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నడుస్తున్న ప్రక్రియను పర్యవేక్షణ ద్వారా నిరంతరం పరిశీలించాలని ఆయన సూచించారు. నేడు తొలి విడత నామినేషన్ల చివరి రోజు కావడంతో అభ్యర్థుల రద్దీ భారీగా ఉండే అవకాశం ఉన్నందున, పత్రాలు, సిబ్బంది, సాంకేతిక సహకారం ముందుగానే సిద్ధంగా ఉండాలని, ఏర్పాట్లు మరింత కట్టుదిట్టం చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. నామినేషన్ పత్రాలు కొరత రాకుండా సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, దాఖలైన పత్రాలను వెంటనే స్కాన్ చేసి ఎన్నికల సంఘానికి పంపేందుకు జీపీఓ ల ద్వారా అదనపు సిబ్బందిని వినియోగించాలని సూచించారు. ప్రతి నామినేషన్ పత్రంపై క్రమ సంఖ్య, తేదీ, సమయం ఖచ్చితంగా నమోదు చేయాలని, ఏ తప్పిదానికి తావు లేకుండా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అభ్యర్థులు నామినేషన్లకు వస్తున్నప్పుడు అవసరమైన ధృవపత్రాలు తప్పనిసరిగా తెచ్చుకోవాలని, సందేహాల పరిష్కారానికి హెల్ప్‌డెస్క్ ను వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ప్రత్యేక బ్యాంక్ ఖాతా తప్పనిసరి అని, అన్ని లావాదేవీలు బ్యాంకింగ్ మార్గంలోనే జరగాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు, రిటర్నింగ్ అధికారులు రవికుమార్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.



# టీ-పోల్ మొబైల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ల సౌలభ్యం కోసం అందుబాటులోకి తెచ్చిన టీ -పోల్ మొబైల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. టీ-పోల్ యాప్ ద్వారా ఓటర్లు తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే వివరాలను పరిశీలించుకోవడంతో పాటు, ఓటరు స్లిప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చని అన్నారు. అలాగే టి-యాప్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని కూడా తెలియజేయవచ్చని అన్నారు. అభ్యంతరాలు, ఫిర్యాదులు ఎం.పీ.డీ.ఓలకు చేరుతాయని, వాటిని పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు.

## నేడు వరంగల్ కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాక

హనుమకొండ టౌన్ , నవంబర్ 28, మేజర్ న్యూస్, కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి శనివారం వరంగల్ పర్యటనకు రానున్నారు. ఆయన భద్రకాళి , వెయ్యి స్తంభాల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్క్ ను సందర్శిస్తారు. కాజీపేట అయోధ్యపురంలోని రైల్వే కోచ్ మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్ ను కూడా సందర్శించనున్నట్లు వరంగల్ బిజేపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తెలిపారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేయాలి



**గ్రామపంచాయతీ ఎన్నికలను సాఫీగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు ఉండాలి**

**జిల్లా ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్**

**గ్రామపంచాయతీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్,డీసీపీ రాజమహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా ఎన్నికల పరిశీలకులు నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం**

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28, మేజర్ న్యూడ్ సూర్య: జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను సాఫీగా నిర్వహించేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు ఉండాలని గ్రామపంచాయతీ ₹ఎన్నికల జిల్లా పరిశీలకులు రవి కిరణ్ ఐ ఎఫ్ ఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి రవి కిరణ్ ఐఎఫ్ఎస్, ఎన్నికల పరిశీలకులు, కమిషనర్, ఈ ఎస్ డి మీసేవ విచ్చేశారు. కలెక్టరేట్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డీసీపీ, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలో మూడు దశల్లో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం, శిక్షణ కార్యక్రమాలు, బ్యాలెట్ బాక్సులు రవాణా, జోన్లు, రూట్, అన్ని అంశాల్లో పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికలు పూర్తిస్థాయి పార దర్శకతతో జరగేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. అనంతరం అబ్జర్వర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కగా పాటించాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతీ ఒక్కరు శిక్షణ పూర్తి చేసుకొని ఉండాలన్నారు.ఎన్నికల నిర్వహణ లో ఎలాంటి సందేహాలు ఉన్న వెంటనే నివృత్తి చేసుకువాలని సూచించారు. కార్యక్రమం లో జడ్పీ సీఈఓ మాధురి షా, ఇంచార్జి డీపీవో, డి ఆర్డీ ఓ వసంత, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్, బ్యాలెట్ బాక్స్, మెటీరియల్, ట్రాన్స్పోర్ట్, తదితర అంశాల నోడల్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం రఘునాథ్ పల్లి,



నీడిగొండ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని కలెక్టర్ తో కలిసి అబ్జార్వర్ సందర్శించి నామినేషన్ ప్రక్రియ ను పరిశీలించారుగ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ ఎలాంటి తప్పిదాలకు చోటు లేకుండా సజావుగా నిర్వహించాలన్నారుఆయా పంచాయతీల కు ఖరారు చేసిన రిజర్వేషన్ల ప్రకారం సంబంధిత వర్గాల అభ్యర్థుల నుంచి నామినేషన్లు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచు, వార్డు సభ్యులు పదవులకు పోటీ చేయు అభ్యర్థులు తమ దరఖాస్తుకు జతపరచాల్సిన వయసు, కుల, ఇతరత్రా ధ్రువీకరణ పత్రాలను నిబంధనల ప్రకారం స్వీకరించాలన్నారు. వారి వెంట సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే135 వర్ధంతి వేడుకలు

**పూలే ఆశయాలను కొనసాగించాలి**

**దళిత రత్న గుండాల నరసయ్య**

తొర్రూరు నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు డివిజన్ కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న పూలే విగ్రహానికి విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యం లో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత రత్న గుండాల నరసయ్య మాట్లాడుతూ మొదటి సామాజిక విప్లవకారుడు మహాత్మా పూలే అని ఆయన ఆశయాలను నేటి తరం యువత కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. మొదటి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అన్నారు.సమకాలిన కుల లింగ వివక్షలకు వ్యతిరేకంగా చేసిన పోరాటం భారత సామాజిక చరిత్రలో ఒక అధ్యాయంగా నిలిచింది 1827 మహారాష్ట్రలోని గోవిందరావు చిన్నబ్బాయి దంపతులకు జన్మించిన పూలే విద్యార్థి దశ నుండే చురుకుగా ఉండేవాడు అన్నారు. తన బ్రాహ్మణ మిత్రుని ఆహ్వానం మేరకు పెళ్లి ఊరేగింపులో పాల్గొనగా అతనిని పక్కకు నెట్టివేసి కులం పేరుతో అవమానిస్తారు జరిగిన అవమానాన్ని తట్టుకోలేక ఈ వ్యవస్థను మార్చాలని మూఢవిశ్వాసాలను సాంఘిక దురాచారాలను కట్టుబాట్లను పారదొరాలని బ్రాహ్మణ వ్యవస్థపై



పోరాటం కొనసాగించిన సామాజిక విప్లవకారుడు పూలే అన్నారు. దినంతటికీ చదువు శూద్రులకు లేకపోవడమేనని గ్రహించి అందరికీ చదువు నేర్పించాలని ఒక సంకల్పంతో మొట్టమొదటి పాఠశాలను ఏర్పాటు చేశారు తన భార్య అయిన సావిత్రికి చదువు చెప్పి మొదటి మహిళా టీచర్ గా మహిళా పాఠశాలను ఏర్పాటు చేశారని తెలిపారు.సతీసహగమనం సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటం చేశాడు స్త్రీల విద్య కోసం కృషి చేశాడు సత్యశోధక్ అనే పత్రికను స్థాపించి దాని ద్వారా సమాజంలో జరిగే అన్యాయాలపై గళం విప్పి వెనుకబడిన అణగారిన వర్గాలకు చేయూతనందించాడు దేవాలయాల స్థానంలో బడులను నిర్మించాలని తద్వారా అందరికీ విద్య అందుతుందని తద్వారా సమాజం మార్పు చెందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సమావేశ నిర్వహణ అధ్యక్షులు జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత రాయిశెట్టి ఉపేందర్ మాదిగ మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి రాయిశెట్టి వెంకన్న మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య న్యూ డెమోక్రసీ మాస్ లైన్ కార్యదర్శి కొత్తపల్లి రవి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ మేకల కుమార్ డాక్టర్ రామ నర్సయ్య పూర్ణచందర్ బీసీ జేఏసీ నాయకులు డొనుక ఐలయ్య అల్లా బాబు కుమారస్వామి సుధాకర్ మంగళపల్లి ఆశయ పెండెం రమేష్ జాటోత్ సురేష్ దళిత ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

**ఎన్నికలను శాంతియుతంగా న్యాయంగా నిర్వహించేందుకు యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలి**

**నామినేషన్ పత్రంలో వివరాలు పూర్తిగా నింపాలి**

**తప్పులు ఉంటే తిరస్కరించాలి**

**పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



సంగెం, నవంబర్ 28 (మేజర్ న్యూస్): గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం సంగెం మండలం పల్లార్ గూడ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రామ పంచా యతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, సిబ్బంది సమన్వయం, ప్రజా సౌకర్యాల మెరుగుదలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల విద్యార్థులతో కూడా ముచ్చటించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడానికి ఇష్టపడి చదవాలని, ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలని ప్రోత్సాహించారు. క్రమశిక్షణ, కష్టపడి చదివే ధోరణి, విజ్ఞానపరమైన ఆసక్తి ప్రతి విద్యార్థిని ముందుకు తీసుకెళ్తాయని ఆమె అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, న్యాయం గా, సమర్థంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ ప్రక్రియ కీలకమైం దని, ప్రతి దశను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. రిజర్వేషన్ పరిశీలన, నామినేషన్ల స్వీకరణ– పరిశీలన, అప్పీల్స్, గుర్తుల కేటాయింపు, అభ్యర్థుల ప్రకటనలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకో కూడదన్నారు. నామినేషన్ పత్రంలో పూర్తిగా నింపాలని, తప్పులు ఉంటే తిరస్కరించాలని స్పష్టం చేశారు. ప్రచార అనుమతుల విషయాన్ని తహసిల్దార్ల ద్వారా చూసుకోవాలని, అభ్యర్థులు నామినేషన్కు ముందు కొత్త బ్యాంక్ ఖాతా తెరవాలని సూచించారు. ఒరిజినల్ నామినేషన్ పత్రాలు ఆర్వోల వద్ద అందుబాటులో ఉంటాయని జిరాక్స్ ప్రతులు వాడకూడదని తెలిపారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలని అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి జెడ్పి సీఈవో రామ్ రెడ్డి తాసిల్దార్ రాజకుమార్ ఎంపీడీవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# భూ నిర్వాసితుల పట్ల సింగరేణి సంస్థ నిర్లక్ష్యం




నష్టపరిహారం చెల్లించడంలో కాలయాపన

జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్

ఓసీ 2ను ముట్టడించిన భూ నిర్వాసితులు

బాధితులకు సంఘీభావం తెలిపినజిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 28 మేజర్ న్యూస్: భూ నిర్వాసితుల పట్ల సింగరేణి సంస్థ నిర్లక్ష్యం వహిస్తుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఆకుదారి వాడ, ఫకీర్ గడ్డ, హనుమాన్ నగర్, మదీనా నగర్, శాంతినగర్ భూ నిర్వాసితులకు నష్టపదిహారం చెల్లించడంలో సింగరేణి సంస్థ పూర్తిగా విఫలమైందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం సింగరేణి సంస్థ భూ నిర్వాసితులు నష్టపరిహారం చెల్లించాలంటూ ఓసీ 2 ప్రాజెక్టును ముట్టడించి ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ భూ నిర్వాసితులు చేస్తున్న పోరాటానికి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సింగరేణి సంస్థ చైర్మన్ తో మాట్లాడి భూ నిర్వాసితులకు రూ. 25 కోట్లు మంజూరు చేయించారని, ఇంతవరకు ఆ డబ్బులను భూ నిర్వాసితులకు ఇవ్వకపోవడం దారుణమన్నారు. అప్పటి భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మూడు నెలల్లో భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పడం..వాటిని ఇంతవరకు చెల్లించకపోవడంతో భూ నిర్వాసితులు



తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకుంటే ఓసీ 2ను అడ్డుకుంటామని, నిరవధిక సమ్మె చేపడుతామని బుర్ర రమేష్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల కమిటీ నాయకులు బుర్ర మనోజ్, బుర్ర వేణు, బుర్ర రాజయ్య, విశాల్, తిరుపతి నాయక్, భీమనపల్లి మహేందర్, విస్లావత్ సమ్మయ్య, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.





# పురుగుల మందుతో రోడ్డు పై బైఠాయించిన మ్రొవానిగూడెం రైతులు

**కలెక్టర్ ఐటిడిఎ పిఓ వెంటనేతమ వద్దకు రావాలని డిమాండ్**

వెంకటాపురం, నూగూరు నవంబర్ 28మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా వెంకటాపురం మండలం మొర్రవాని గూడెం గ్రామంలో రైతులు పురుగుల మందు రైతులు తో రోడ్డు పై బైఠాయించిన సంఘటన చోటుచేసుకుంది పోలీసులు ఎంత చెప్పినా వినకుండా కలెక్టర్ ఐటిడిఎ పిఓ వెంటనే తమ వద్దకు వస్తే తప్ప ధర్నా విరమించమని హెచ్చరించారు రెండు రోజులుగా ఇసుక ర్యాంపు కి వ్యతిరేకంగా అదే గ్రామంలో గత రెండు రోజులుగా గ్రామస్తులు రిలే నిరాహార దీక్షలు చేపట్టిన విషయం విధితమే ,శుక్రవారం ఉదయం వ్యవసాయ పనులకు వెళ్తున్న బిసి రైతుల పై అందులో స్త్రీల పై కమిటీ సభ్యులు దాడి చేశారని రైతులు ఆరోపిస్తున్నారు ఇసుక ర్యాంపు సంబంధించిన కమిటీ మధ్య తలెత్తిన చిన్న వివాదంతో తార స్థాయికి చేరి మహిళపై చేయి చేసుకునేదాక వచ్చింది అని ఆగ్రహించిన రైతాంగం పురుగుల మందుతో రోడ్డు పై బైఠాయించినట్లు తెలిపారు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ యంత్రాంగం ఎంత సర్ది చెప్పిన, వినకుండా కలెక్టర్



ఐ.టీ.డీ.ఏ పీవో వెంటనే మా వద్దకు రావాలని పురుగుమందు డబ్బాలతో రోడ్లపై ధర్నాకు దిగడం జరిగింది.



**ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు**

పరకాల, నవంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం పరకాల మున్సిపల్ పరిధిలోని పెద్దరాజీపేట ఆరవ వార్డులోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ స భ్యులు మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్-చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను, ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, పరకాల బ్లాక్. కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మడికొండ సంపత్ కుమార్, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గోనాథ్, ఎస్టి సెల్ కమిటీ పరకాల నియోజకవర్గ కన్వీనర్ పాలకుర్తి శ్రీను, షెడ్యూల్ క్యాస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ కన్వీనర్ గూడెల్లి సదన్ కుమార్, నాయకులు పసుల రాజకుమార్, ఉడుత సంపత్, మడికొండ రామూర్తి, మంద సురేష్, బొజ్జం సాయి, మోతే పెద్ద రాజయ్య, మోతే చిన్న రాజయ్య, అల్లే రాజయ్య, అడపా బాపూరావ్, మోరే పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ ఎన్నికలకు.. జాక్పాట్ కొట్టిన మహిళ

సంగెం, నవంబర్ 28 (మేజర్ న్యూస్ సూర్య ): వరంగల్ జిల్లా సంగెం మండలంలో ఓ మహిళ సర్పంచ్ ఎన్నికలకు జాక్పాట్ కొట్టింది. ఆశాలపల్లి గ్రామ పంచాయతీ ఎస్సీ మహిళలకు రిజర్వ్ కావడంతో, ఆ గ్రామంలో ఉన్న ఏకైక ఎస్సీ మహిళా ఓటరు కొంగర మల్లమ్మ ఏకగ్రీవంగా సర్పంచ్గా ఎన్నిక య్యారు. పంచాయతీలో 1,600 మందికి పైగా ఓటర్లు ఉన్నప్పటికీ, రిజర్వేషన్ కారణంగా మల్లమ్మ ఒక్కరే పోటీకి అర్హత సాధించారు. ఈ నేపథ్యంలో, అన్ని రాజకీయ పార్టీల నాయకులు మల్లమ్మను తమ పార్టీలో చేర్చుకోవడానికి ఒత్తిడి తెస్తున్నారని ఎంపీడీవో రవీందర్ తెలిపారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# విద్యార్థి దశ నుండే సైన్స్ పై మక్కువ పెంచుకోవాలి

**కలెక్టర్ డాక్టర్ సత్యశారద**

**సైన్స్ ఫెయిర్ ను సందర్శించిన డాక్టర్ కలెక్టర్ సత్య శారద**

**రెండవ రోజు వరంగల్ జిల్లా సైన్స్ ఫెయిర్ కు పోటెత్తిన విద్యార్థులు**

**శాస్త్రీయ ఆవిష్కరణలకు వేదిక అయిన ప్రదర్శన**

**6000 మంది విద్యార్థులు, వెయ్యి మంది ఇతర సందర్శకుల రాక**



వరంగల్ టౌన్, నవంబర్ 28 ,మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థి దశ నుండే సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు.వరంగల్ ఉర్సు గుట్ట తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ పాఠశాలలో జరుగుతున్న ఇన్స్పైర్ అవార్డ్స్ మనక్ , ఆర్ బి వి పి సైన్స్ ఎగ్జిబిషన్ కి రెండవ రోజు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరై ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్ను సందర్శించి విద్యార్థుల ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా పరిశీలిస్తూ అభినందనలు తెలిపారు. ఉదయం నుంచే విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శాస్త్రాభిమానులు బారులు తీరారు. వివిధ పాఠశాలల నుండి వచ్చిన బాలబాలికలు తమ ప్రతిభను శాస్త్రీయ ఆలోచనలతో సమన్వయం చేస్తూ, సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపే విధంగా రూపొందించిన మోడళ్లు ప్రదర్శించారు. విద్యార్థులు సైన్స్ ఫెయిర్ స్ఫూర్తితో ముమ్ముందు మరిన్ని ఉత్తమమైన ప్రాజెక్టులు రూపొందించాలని, పాఠశాల స్థాయి నుండి సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ను ఉపాధ్యాయులు ఉపయోగించుకోవాలని, విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు దృష్టి సారించేలా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. జిల్లాలోని 85 ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల, కస్తూర్బా, టెక్నికల్ పాఠశాలల నుంచి 6 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. వెయ్యికి పైగా ఇతరులు వీక్షించారు. శాస్త్రం పట్ల విద్యార్థుల ఆసక్తి, ప్రయోగ పరిజ్ఞానం, సృజనాత్మకత చూసి సందర్శకులు ముచ్చటపడ్డారు. అటవీశాఖ , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు.జీవవిజ్ఞానం, పర్యావరణ సంరక్షణ, నీటి నిర్వహణ, పునర్వినియోగ శక్తులు, వ్యవసాయ యాంత్రీకరణ,



సుస్థిర అభివృద్ధి, రోబోటిక్స్, టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలు వంటి విభాగాల్లో విద్యార్థులు సరికొత్త నమూనాలు ప్రదర్శించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ, ఆదివాసి పరిసరాల నుంచి వచ్చిన విద్యార్థులు శాస్త్రీయమైన ఆలోచనలతో ముందుకు రావడం ఇది భారత భవిష్యత్తుకు గొప్ప సంకేతమన్నారు. శాస్త్రం పట్ల ఆసక్తి పెంపొందించడం, ప్రయోగాత్మక జ్ఞానం పాఠశాల స్థాయి నుంచే పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అన్నారు.జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విభిన్న ఆలోచనలతో విద్యార్థులు వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించడం సంతోషదాయకమన్నారు. డిసెంబర్ రెండవ వారంలో రాష్ట్రస్థాయిలో జరిగే ప్రదర్శనలో జిల్లా స్థాయిలో ఉత్తమంగా ఎంపికైన ప్రాజెక్టులను పంపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల వినూత్న ప్రాజెక్టులు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. రైతులకు ఉపయోగపడే స్మార్ట్ సీడ్ ప్లాంటర్, అప్రమత్తత కలిగించే రోడ్ యాక్సిడెంట్ అలర్ట్ సిస్టమ్, నీటి కొరత



నివారణకు గ్రౌండ్ వాటర్ రీచార్జ్ మోడల్, పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్, పారిశుద్ధ్యానికి సెన్సార్ ఆధారిత డస్ట్ బిన్, అనారోగ్యాలను పర్యవేక్షించే హెల్త్ మానిటరింగ్ బ్యాండ్, శారీరక శ్రమ తగ్గించే శ్రామికుల కోసం బరువుల మోయు యంత్రం లాంటి ప్రాజెక్టులు సందర్శకుల ప్రశంసలు అందుకున్నాయి.పాఠశాల విద్యార్థుల్లో సమాజ సేవ భావన పెంపొందించేందుకు, సమస్యలను శాస్త్రీయ పద్ధతిలో విశ్లేషించి పరిష్కార మార్గాలను ఆచరణలోకి తేవడానికి ఈ వేదిక ఎంతగానో దోహదపడుతోందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల్లో టీమ్ వర్క్, పరిశోధనా దృక్పథం, ప్రదర్శన నైపుణ్యం, సాంకేతిక సామర్థ్యాల పెంపుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో కీలకమని అన్నారు.ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ మనకు తెలిసిన పాఠశాల జ్ఞానం పుస్తకాల వరకే కాకుండా ప్రయోగాల రూపంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్చే అవకాశం ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ మనకు ఇచ్చింది. ఈ వేదిక మా లోతైన ఆలోచనలకు ప్రోత్సాహం ఇచ్చింది అని చెప్పారు. ప్రదర్శనను సందర్శించిన తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభ పట్ల ఆనందం వ్యక్తం చేసారు ఈ తరం పిల్లల్లో శాస్త్రీయ చైతన్యం పెరగడం ఎంతో ఆనందం. భవిష్యత్తులో శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, పరిశోధకులు తయారుకావడానికి ఇది గొప్ప పునాది అని అన్నారు. కాలుష్యాన్ని తగ్గించడం ఎలా అనే అంశంపై ఈరోజు సెమినార్ కార్యక్రమము నిర్వహించబడిందని, నేడు ముగింపు కార్యక్రమం ఉందని, వివిధ పాఠశాలలు విద్యార్థులను సైన్స్ ఫెయిర్ కు పెద్ద ఎత్తున తీసుకుని రావాలని డిఇఓ రంగయ్య నాయుడు ,జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ కోరారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందు కే వైజ్ఞానిక ప్రదర్శనలు

**పుస్తకాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అలవరుచుకోవాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించేందుకే వైజ్ఞాన ప్రదర్శనలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.శుక్రవారం జిల్లా స్థాయి ఇన్స్పైర్, సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని జిల్లా విద్యా శాఖ అధికారులు స్థానిక సాన్ మారియా ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారుసైన్స్ ఫెయిర్ కన్వీనర్, అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు, జిల్లా విద్యాధికారి పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ ఎంచుకున్నటువంటి థీమ్, సబ్ థీమ్లు అభిరుచులకు తగ్గట్టుగా ఈ కాలానికి, మన దేశానికి అవసరమైనటువంటివిగా ఉన్నాయన్నారు. విద్యార్థులు కేవలం సైన్స్ చదవడం కాకుండా ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని తమ జ్ఞానాన్ని ఇంకా పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు స్మార్ట్ ఫోన్ ద్వారా అందుబాటులో ఉన్నటువంటి ఏ ఐ ఆప్స్ ద్వారా ఎటువంటి సమాచారాన్ని అయినా సరైన సూచనలు ఇచ్చి మనం పొందగలిగే అవకాశం ఉన్నందున విద్యార్థులు ఈ యొక్క అవకాశాన్ని మంచికి ఉపయోగించి తమ జ్ఞానాన్ని పెంపొందించుకొని మంచి భవిష్యత్తు పొందాలని ఆయన సూచించారు. పలు పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చే ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా లాంటి సంస్థలతో ఒప్పందం కుదుర్చుకొని





మన పాఠశాల విద్యార్థులందరికీ కోర్స్ మెటీరియల్ పొందే అవకాశం కల్పించిందని తమ వద్ద ఉన్నటువంటి స్మార్ట్ ఫోన్ల ద్వారా ఉపాధ్యాయుల సహకారంతో ఖాన్ అకాడమీ ఫిజిక్స్ వాలా కి సంబంధించిన బోధన వీడియోలు వీక్షించాలని తెలిపారు. కాలాన్ని వృధా చెయ్యరాదని, స్మార్ట్ ఫోన్ ను మంచి పనులకు ఉపయోగించాలని ఆయన అన్నారు. సభావరణలో ఉన్నటువంటి పిల్లలను సైన్స్ కి సంబంధించినటువంటి ప్రశ్నలను కలెక్టర్ అడిగి వారి సామర్థ్యన్ని పరీక్షించారు. సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ప్రశంసించారు. అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్ కుమార్ మాట్లడుతూ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, తమ తమ అభిరుచి, ఆసక్తి అనుగుణంగా తమ కోర్సు ఎంచుకొని జీవితంలో రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఇందుకు గాను ఉన్న సౌకర్యాలు సంపూర్ణంగా వినియోగించుకోవాలని అన్నారు. ప్రదర్శన గదులలోని ప్రాజెక్టలను అదనపు కలెక్టర్ తో కలిసి కలెక్టర్ ప్రారంభించి వీక్షించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు, పరికరాలను వీక్షించి విద్యార్థులతో మాట్లాడారు.కార్యక్రమం లో సైన్స్ ఫెయిర్ 333, ఇన్స్పైర్ 77 ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సత్యనారాయణ మూర్తి , సైన్స్ అధికారి ఉపేందర్ , సైన్స్ ఫెయిర్ కో కన్వీనర్ ఏ ఎం వో శ్రీనివాస్ , సైన్స్ ఫెయిర్ జాయింట్ కన్వీనర్ ఎంఈఓ శంకర్ రెడ్డి, ఏసీజి రవి కుమార్ , సీఎంఓ నాగరాజు , ఏ ఎస్ సి శ్రీకాంత్ రెడ్డి , డిసిపి సెక్రటరీ చంద్రబాన్ , పాఠశాల కరస్పాండెంట్ జగన్ మోహన్ రెడ్డి, మండలాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రధాన బాధ్యులు పాల్గొన్నారు.



## సీఎం సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గనికి పర్యటనకు సీఎం రాక ఖరారైన నేపథ్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నర్సంపేట పట్టణంలోని పాఖాల రోడ్డులో మెడికల్ కాలేజీ ఆవరణలోని స్థలాన్ని బహిరంగ సభ కోసం హెలిపాడ్ కోసం రెండు స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏసీపీ రవీందర్ రెడ్డి,ఆర్డీఓ ఉమారాణి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# సామాజిక విప్లవ చైతన్య స్ఫూర్తి

# మహాత్మ జ్యోతిరావు పూలే



## అంబేద్కర్ యువజన సంఘం

## జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి

నెక్కొండ ,నవంబర్ 28 మేజర్ న్యూస్ ( సూర్య): నెక్కొండ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో శుక్రవారం అంబేద్కర్ యువ జన సంఘం తో పాటు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 135 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం అంబేద్కర్ యువ సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం కోసం పోరాడారన్నారు. 19వ శతాబ్దపు చీకటి రోజుల్లో బ్రాహ్మణీయ కుల తత్వపు కోరల్లో చిక్కి శల్యమైపోతున్న అణగారిన వర్గాలలో కుల నిర్మూలన దృక్పథాన్ని బోధించి అగ్రకుల దోపిడి వర్గానికి వ్యతిరేకంగా అట్టడుగు వర్గాలను సామాజిక విప్లవం దిశగా మేల్కొల్పిన తొలి సామాజిక విప్లవ చైతన్యమూర్తిగా పూలే నిలిచారన్నారు. స్త్రీ విద్యకు అంకురార్పణ చేసిన ఏకైకవ్యక్తి పూలే అని గుర్తుచేశారు. మొదటిసారిగా స్త్రీలకు పాఠశాలను నెలకొల్పి తన భార్య అయిన సావిత్రిబాయి పూలేని దేశంలో మొదటి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారన్నారు. కరుడుగట్టిన సామాజిక కట్టుబాట్లను తీవ్రంగా వ్యతిరేకించే పూలే వాటి నిర్మూలన కోసం జీవితమంతా పరితపించారన్నారు. జ్యోతిరావు పూలే అందించిన స్ఫూర్తి , పోరాట పటిమ ఎంతో గొప్పదన్నారు జ్యోతిరావు పూలే ఆశయ సఫలత ఆగిపోకుండా ఆయన అందించిన అపార జ్ఞాన ఉద్యమ వారసత్వంతో చైతన్యయుతంగా ముందుకు తీసుకువెళ్లి సమరశీల సామాజిక,రాజకీయ ఉద్యమాన్ని పునర్నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఈదునూరి యాకయ్య, అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనింగ్ కమిటీ సభ్యులు ఇటికాల సంజీవ, ఈదునూరి ప్రభాకర్, వడ్డూరి కుమార్, మందుల పరమాత్మ,, ఎంఆర్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము కార్తీక్, బీడిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మనుబోతుల మల్లయ్య,కొంగర సూర్యారావు, ఈదునూరి శ్రీనివాస్,కనుకుర్తి అరవింద్, కుక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

చిట్యాల, నవంబర్ 28, మేజర్ న్యూస్: సామాజికవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశా లలో, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆదర్శ పాఠశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాసాల వెంకటేశ్వర్లు, అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలే 135వ వర్ధంతి వేడుకలకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రమేష్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య లు పాల్గొని పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్, పుల్ల మల్లయ్య మాట్లాడుతూ అప్పుడు ఉన్న పరిస్థితుల్లో చదువుకు దూరమైన పేదలను చేరదీసి వారికి విద్యాబోధన నేర్పించిన గురువు అని పేర్కొన్నారు. అణగారిన సమాజానికి మార్గ నిర్దేషులుగా ఉన్న నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధనలక్ష్మి, సమీర, రామస్వామి, భాస్కర్, సాగర్, అశోక్ ఎస్సీ హాస్టల్ వార్డెన్ వేణు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సరిగోమ్ముల రాజేందర్, కట్కూరి రాజు, గురుకుంట్ల కిరణ్, పాముకుంట్ల చందర్, గడ్డం సదానందం తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ సమస్యలపై అవగాహన అంకితభావం ఉన్న వారిని సర్పంచ్ గా ఎన్నుకోవాలి

### నీతి నిజాయితీ పోరాట పటిమ కలిగిన వారికే ఓటర్లు పట్టం కట్టాలి

### ఎం సి పి ఐ (యు) బలపరిచిన అభ్యర్థులని గెలిపించాలి

### వరంగల్ డివిజన్ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



వర్ధన్నపేట నవంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై అవగాహన కలిగి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపించే అభ్యర్థులకే ఓట్లు వేయాలని ఈ క్రమంలో ఎం సి పి ఐ (యు) బలపరిచిన సర్పంచ్ వార్డు మెంబర్ల అభ్యర్థులను గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎం సి పి ఐ (యు) వరంగల్ డివిజన్ కమిటీ సమావేశం కామ్రేడ్ కనకం సంధ్య అధ్యక్ష తన వర్ధన్నపేట లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పాలక పార్టీలు రాజకీయాలను వ్యాపారంగా మార్చి ఓట్లు సీట్లు అధికారం కోసం ఎంతకైనా దిగజారుతున్నాయని ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారని ఈ క్రమంలో గ్రామాల్లో ప్రజా సమ స్యలు విలయతాండవం చేస్తున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థ ల అభివృద్ధికి కనీస నిధులు కేటాయించకపోవడంతో గ్రామీణ ప్రజానికం అనేక అవస్థలు పడుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో పాలక పార్టీలపై పోట్లాడి నిధులు సాధించి గ్రామాన్ని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్క రించి అభివృద్ధి పథంలో తీసుకెళ్లగలిగే సమర్థుడైన అభ్యర్థులను సర్పంచ్ వార్డు మెంబర్లుగా గెలిపించే విధంగా ఓటర్లు ఆలోచించాలని అందులో భాగంగా నీతి నిజాయితీ విలువలకు పోరాట పటిమకు నిలువుటద్దంగా నిలిచే ఎం సి పి ఐ యు బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పిలు పునిచ్చారు. అనంతరం రాయపర్తి వర్ధన్నపేట గీసుకొండ సంగెం మండలాల్లో పోటీ చేసే గ్రామాలను వార్డులను గుర్తించి అభ్యర్థులను ఖరారు చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి డివిజన్ కార్యదర్శి మంద రవి డివిజన్ నాయకులు గూడ సురేష్ సోమిడి రవి శివ కుమారస్వామి యమునా లక్ష్మి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు శాస్త్రీయ అవగాహనా పెంచుకోవాలి

### ప్రభుత్వ వైద్య కళాశాల ములుగు సూపరింటెండెంట్ డాక్టర్ చంద్ర శేఖర్

తాడ్వాయి నవంబర్ 28మేజర్ న్యూస్ సూర్య : జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ జిల్లా స్థాయి పరీక్ష పోటీలు ఏటునాగారం మండలంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపరింటెండెంట్ ప్రభుత్వ వైద్య కళాశాల చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంచుకోవాలని,శాస్త్రీయ కలిగి ఉండాలని, హేతుబద్ధంగా ఆలోచన చేయాలని, మూఢనమ్మకాలను వదిలిపెట్టాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు,విద్యార్థులు సైన్స్ ను జీవితంలో ప్రతి ప్రశ్నకి సైన్సు సమాధానం చెబుతుందని ఈ రోజులలో సమాజంలో ఆకస్మిక గుండెపోటు మరణాలు అధికంగా ఉన్నాయని ప్రతి ఒక్కరు కూడా సిపిఆర్ పరీక్షలు తప్పకుండా నేర్చుకోవాలని, ప్రజలకు అత్యవసరమైనప్పుడు సేవలు చెకుముకి పరీక్షలకు జిల్లా నలుమూలల నుండి దాదాపుగా 40 పాఠశాలల విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ స్థానంలో పాల్గొన్నారు. అధ్యక్షులు కొయ్యడ మల్లయ్య, మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచి కలిగి ఉండాలని, మూఢనమ్మకాల నుంచి దూరంగా సమాజాన్ని కాపాడే విధంగా ఉండాలని 40 పాఠశాలలు జిల్లా నలుమూలల నుండి రావడం చాలా సంతోషమని, ఉపాధ్యాయులు,అందరు సహకారంతో గ్రాండ్ సక్సెస్ఈ జిల్లాస్థాయి చెకుముకి పోటీలు నిర్వహించడం చాలా సంతోషమని ఉపాధ్యాయులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు కలకోట్ల నరేష్ రెడ్డి,చెకుముకి జిల్లా కన్వీనర్ పల్లె నాగరాజు, మహిళా సమత సొసైటీ కన్వీనర్ యమునా,పర్యావరణ సబ్ కమిటీ కన్వీనర్ అనిత,హెడ్మాస్టర్ రేవతి,అలుబాక హెడ్మాస్టర్ వెంకటరావు,జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు పోడెం సమ్మయ్య,కొగిలా శ్రీరంగం,రేగా నరేంద్రకుమార్, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయులు కిరణ్,ప్రేమ్ కుమార్,రమేష్,నర్సింహారావు, నాయీముద్దీన్, వెంకన్న,పాపయ్య,శశిధర్, మౌనిక, వెంకటేష్,శ్రీనివాస్, సుమలత,భాగ్యలక్ష్మి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో

## పది మంది వ్యక్తుల బైండోవర్

### అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### పస్రా ఎస్ఐ అచ్చ కమలాకర్



గోవిందరావుపేట, నవంబర్ 28 (మేజర్ న్యూస్ సూర్య): అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని పసరా ఎస్సై అచ్చ కమలాకర్ తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంతకు ముందు వివిధ నేరాలకు పాల్పడి వారి మీద సస్పెక్ట్ షీట్, రౌడీ షీట్ ఓపెన్ చేయ బడ్డ పది మంది వ్యక్తులను పస్రా ఎస్ఐ శుక్రవారం తాసిల్దార్ సృజన్ కుమార్ సమక్షంలో బైండోవర్ చేయడం జరిగింది. ఎలక్షన్ల సందర్భంగా ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, శాంతి భద్రతలకు విగాతం కల్గించిన వారిపైన చట్ట రీత్యా చర్యలు తీసుకుం టామని పస్రా ఎస్ఐ ఈ సందర్భంగా తెలిపారు.



## బలహీన వర్గాల ఆశా జ్యోతి మహత్మ పూలే

### పూలే విగ్రహ చైర్మన్ విజయగిరి సమ్మయ్య

మల్హార్, నవంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేసిన బడుగు, బల హీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే అని కొయ్యూరు పూలే విగ్రహ కమిటీ చైర్మన్ విజయగిరి సమ్మయ్య నాయి అన్నారు. శుక్రవారం మహత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను మండలంలోని కొయ్యూర్ ప్రదాన సెంటర్ లో ఘనంగా నిర్వహించి మాట్లాడారు. పూలే అంటరాని తనాన్ని అసమానతలు లేని సమాజ నిర్మాణానికి పోరాటం చేశారని వారి జీవితం మొత్తం బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడుతూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లకావత్ సవేందర్, తాజోద్దీన్, బాద్రపు సమ్మయ్య, అక్కినవేని సమ్మయ్య, కటకం శ్రీనివాస్, మారుపాక శ్రీనివాస్, శంకర్ రావు, నరేశ్, తిరుపతి, లచ్చయ్య, మల్లేష్, కమలోద్దీన్, ముకుందం, రవి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఫెలోషిప్ కు పుల్ల ప్రతాప్ ఎంపిక



చిట్యాల, నవంబర్ 28 మేజర్ న్యూస్: జాతీయ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డ్ కు మండల కేంద్రం చెందిన పుల్ల ప్రతాప్ ను ఎంపికైనట్లు కాకతీయ దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జితేందర్ మను తెలిపారు. గత 15 సంవత్సరాలుగా పుల్ల ప్రతాప్ అంబేద్కర్ ఆశయాల కొరకు కృషి చేస్తూ, కళారంగాల్లో గాయకుడిగా, రచయితగా సమాజంలో జరుగుతున్న అనేక విషయాలపై ప్రత్యేక కృషి చేస్తు విశిష్ట సేవలు అందిస్తున్న పుల్ల ప్రతాప్ సేవలను గుర్తించి కాకతీయ దళిత సాహిత్య అకాడమీ ఢిల్లీ వారు ఎంపిక చేయడం జరిగిందాని అన్నారు. ఢిల్లీలో పంచశీల ఆశ్రమంలో డిసెంబర్ 12న జరిగే 41వ జాతీయ సదస్సులో ప్రముఖులచే ఈ అవార్డును అందిస్తున్నట్లు డాక్టర్ జితేందర్ మను తెలిపారు. పుల్ల ప్రతాప్ మాట్లాడుతూ నా సేవలను గుర్తించి అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డుకు ఎంపిక చేసినందుకు కాకతీయ దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జితేందర్ మను కు కృతజ్ఞతలు తెలుపారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ధర్నాలు చేసిన వారి కేసులు నమోదు చేయాలి

### డిమాండ్ చేసిన ఆదివాసీ సంఘాలు

### ఆదివాసీ మహిళల పైన హత్యా యత్నానికి పాల్పడ్డ గిరిజనేతరుల పైన కేసులు పెట్టాలి

### ఆదివాసీల పై దాడులకు పాల్పడుతూ ఉంటే మౌనం వహిస్తున్న అధికారులు

### చట్ట బద్ధమైన హక్కును కాలరాస్తే ఉపేక్షించేది లేదు

### గిరిజనేతరుల కబ్జా లో ఉన్న ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాదినం చేసుకోవాలి

### రాజకీయ పార్టీలు ఆదివాసీల పక్షాన నిలబడాలి




వెంకటాపురం నూగూరు నవంబర్ 21 28 సూర్య మేజర్ న్యూస్: షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీల పై గిరిజనేతరుల దాడులు రోజు రోజు కి పెచ్చు మీరుతున్నాయని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆరోపిం చింది. అబ్బాయి గూడెం ఇసుక క్వారీ పెసా చట్ట నిబంధనలకు లోబడి జరు గుతూ ఉంటే స్థానిక గిరిజనేతరులు ఉద్దేశపూర్వకంగా పనులకు అడ్డుపడు తూ అడిగిన ఆదివాసీ మహిళల పైన గత వారం రోజులుగా విచక్షణ రహి తంగా దాడులు చేస్తూ ఉంటే వారి పై చర్యలు కరువయ్యాయని మం డిపడ్డారు. శుక్రవారం ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయ కులు దాడికి గురైన ఆదివాసీ మహిళలు కొర్స జ్యోతి, మునీకాంత, ముర్రం వెనకటరమణ, సున్నం కుమారి, నాగమణి లను పరామర్శించారు. అనంతరం ఆదివాసీ నాయకులు కొర్స నర్సింహా మూర్తి, పూనెం రాంచం దర్, ఉయిక శంకర్, పర్శిక సతీష్, సిద్దబోయిన సర్వేష్, కుచ్చింటి చిరంజీవి, పూనెం ప్రతాప్ మాట్లాడుతూ పెసా చట్టం ప్రకారం 1/3 మెజారిటీ తో గ్రామసభ ఆమోదం పొంది స్వయం ఉపాధి పొందు తూ ఉంటే అర్హత లేని గిరిజనేతరులు భౌతిక దాడులకు పాల్పడడం అన్యాయం అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగ బద్దంగా హక్కులు పంచబడ్డాయి అన్నారు. ఎవరి హక్కులు వారు అనుభవించడం న్యాయం అన్నారు. ముని కాంత అనే ఆదివాసీ మహిళను బండరాయి తో కొట్టి చంపుతా అని వెంటాడడం పైన ఆదివాసీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. అన్ని రాజకీయ పార్టీలు గిరిజన చట్టాలను లెక్క చేయకుండా గిరిజనేతరుల పక్షాన ఉండి ఆదివాసీ మహిళల పైన దాడులు చేపిస్తున్నారని అన్నారు. అధికార పార్టీకి చెందిన నాయకులు గిరిజనేతరులను రెచ్చగొట్టి క్వారీ నిర్వహణ పనులను జరుగకుం డా అడ్డుపడాలని, అడ్డువస్తే దాడులు చేయాలనీ ప్రేరేపిస్తూ కుట్ర చేస్తున్నట్టు తెలిపారు. అబ్బాయిగూడెం క్వారీని నడవకుండా ఆపితే ఊరుకునేది లేదని ఆదివాసీ సంఘాల నాయకులు హెచ్చరించారు. క్వారికి, సొసైటీ మహిళలకు పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు దాడులకు గురైన ఆదివాసీ మహిళలకు ఆదివాసీ చట్టాలకు అండగా ఉండాలని అన్నారు. ఎన్నికల కోడ్ ని ఉల్లంఘించి ధర్నాలు చేసిన వారి పై కేసులు పెట్టాలని డిమాండ్ చేసారు. ఇదే అంశం పై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ని కలుస్తామని ఆదివాసీ సంఘాలు వెల్లడించాయి. ఆదివాసీ మహిళల పైన దాడులు చేసి, చట్ట బద్దంగా ఆదివాసీలకు దక్కాల్సిన హక్కులకు ఆటంకం కలిగించిన వారి మీద ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలనీ జిల్లా ఎస్పీ ని కోరినారు.

నల్లకుంట పల్లి, ముర్రవానిగూడెం రెవిన్యూ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన గిరిజనేతరుల పైన క్రిమినల్ కేసులు పెట్టి, ఆ భూములను వెనక్కి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరినారు...అనంతరం వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతి రావు లకు ఘటన పై ఫిర్యాదు చేసారు. నాయకులు తాటి లక్ష్మణ్, ముర్రం రాజేష్ ముర్రవానిగూడెం ఆదివాసీలు పాల్గొన్నారు.

## ఆధునిక ప్రొసీజర్తో 84 ఏళ్ల రోగికి నూతన జీవితం అందించిన

# వరంగల్ మెడికోవర్ హాస్పిటల్స్ వైద్యులు

వరంగల్, నవంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్ వైద్య బృందం అత్యాధునిక పద్ధతిలో అంజియోప్లాస్టీ చేసి, 84 ఏళ్ల నెల్లుట్ల రామ్ మోహన్ రావు ప్రాణాలను కాపాడింది. ఈ విధమైన ప్రొసీజర్ను ఈ ప్రాంతంలో మొదటిసారిగా విజయవంతంగా నిర్వహించడం విశేషం. 2005లో బైపాస్ శస్త్రచికిత్స, 2015లో స్టెంట్ పొందిన రోగి ఇటీవల తీవ్రమైన హార్ట్ అటాక్ తో ఆసుపత్రికి చేరుకున్నారు. పరీక్షల్లో ఆయన హార్ట్ ఆర్టరీలు అధికంగా కాల్షియంతో గట్టిపడి ఉండటం గుర్తించారు. ఇది తెలంగాణలో వృద్ధ వయస్సు గల హృదయ రోగుల్లో సాధారణంగా కనిపించే, అత్యంత క్లిష్ట పరిస్థితి.అత్యంత గట్టిపడ్డ, కాల్షియం పేరుకుపోయిన ఆర్టరీల్లో సాధారణ బెలూన్లు లేదా స్టెంట్లు సరిగా పనిచేయవు. రక్తనాళం దెబ్బతినే ప్రమాదం, మళ్లీ మళ్లీ హార్ట్ అటాక్స్ వచ్చే అవకాశాలు, హఠాత్తుగా కర్డియాక్ సమస్యలు ఏర్పడే అవకాశం ఎక్కువ. తెలంగాణలో 70 ఏళ్లు పైబడిన హార్ట్ పేషెంట్లలో దాదాపు 30 నుండి నుండి35 శాతం మందికి మధ్యస్థం నుండి తీవ్రమైన కాల్షియం డిపాజిట్స్ ఉంటాయి, వీరిలో పురుషుల శాతం సుమారు 60 శాతం ఉంటుంది.




డాక్టర్ సంతోష్ మొడానీ మోహన్లాల్, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ , లీడ్ ఆపరేటర్ మాట్లాడుతూ,వృద్ధుల్లో ఇలాంటి క్లిష్ట బ్లాకేజీలు చాలా అరుదుగా కనిపిస్తాయి. సాధారణ అంజియోప్లాస్టీ ఇక్కడ పనిచేయదు. ఎందుకంటే స్టెంట్ గట్టిపడ్డ కాల్షియంలో విస్తరించదు. ఆధునిక టెక్నిక్తో కాల్షియాన్ని సురక్షితంగా మార్చి, అద్భుతమైన స్టెంట్ ఎక్స్పాన్షన్ సాధించాము. రీ-బ్లాకేజీ ఛాన్స్ చాలా తక్కువ. సమయానికి చికిత్స అందకపోయి ఉంటే మళ్లీ మళ్లీ హార్ట్ అటాక్ లేదా తీవ్ర హార్ట్ ఫెయిల్యూర్ వచ్చే ప్రమాదం చాలా ఎక్కువ అని తెలిపారు.ఇప్పటికే బైపాస్, స్టెంట్ చేసిన ఆర్టరీలో ఇంత భారీ కాల్షియం ఉండటం చికిత్సను మరింత క్లిష్టం చేస్తుంది. తాజా ఐవీఎల్ రోటేషనల్ అబ్లేషన్, ఆర్బిటల్ అథిరెక్టమీ, లేజర్ వంటి వాటితో ఇప్పుడు ఇలాంటి కఠినమైన బ్లాకేజీలను సురక్షితంగా చికిత్స చేసి, దీర్ఘకాల ప్రయోజనాలు ఇవ్వగలమని తెలిపారు. ఇంతకుముందు చికిత్సకు వీలులేని రోగులకు ఇవి ఒక వరంలాంటివి అని పేర్కొన్నారు.

విజయవంతమైన ప్రొసీజర్ ద్వారా వరంగల్ మెడికవర్ హాస్పిటల్స్ అత్యంత ప్రమాదకరమైన హృదయ రోగాలను కూడా ప్రపంచ స్థాయి సాంకేతికతతో చికిత్స చేయగల సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలు ఇక మెట్రో నగరాలకు వెళ్లకుండానే ఆధునిక, ప్రాణరక్షక హృదయ చికిత్సలను స్థానికంగానే చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ సెంటర్ హెడ్ నమ్రత , ఏజిఎం హరినాథ్ పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని

# ఖచ్చితంగా పాటించాలి

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

### నామినేషన్ కేంద్రాల తనిఖీలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

రేగొండ, నవంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల తొలి విడత నామినేషన్ల నేపథ్యంలో శుక్రవారం మండలంలోని గూడెపల్లి నామినేషన్ కేంద్రం, రూపిరెడ్డిపల్లి చెక్పోస్ట్లను ఆయన స్వయంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ... ఎన్నికల ప్రక్రియ శాంతియుతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలన్నారు. చట్టం అందరికీ సమానమని, ఎవరైనా ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెక్పోస్టుల్లో వాహనాల తనిఖీని మరింత కట్టుదిట్టం చేయాలని, నిధులు, మద్యం, విలువైన వస్తువుల అక్రమ రవాణాపై శూన్య సహన విధానంతో వ్యవహరించాలని ఎస్పీ అధికారులకు సూచించారు. ప్రజల భద్రత, ఎన్నికల శాంతి భద్రతల విషయాల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు బలగాలను నియమించాలని సూచించిన ఎస్పీ,



అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. చట్టం పరిపాలనను కఠినంగా అమలు చేయడానికి పోలీసు విభాగం పూర్తిగా సిద్ధంగా ఉందని, మండలం మొత్తం ప్రశాంత వాతావరణం కొనసాగించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం సీఐ కరుణాకర్ రావు, రేగొండ ఎస్ఐ రాజేష్ పాల్గొన్నారు.





## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



గీసుగొండ నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ మహానగరం పాలక సంస్థ16 వ డివిజన్ పరిధిలోని ధర్మారంలో కంప సమ్మయ్య ఇంటి వద్ద నుండి బొల్లం వాడ వరకు,పులి సంతోష్ ఇంటి నుండి నాసం కుమారస్వామి(బాబు) ఇంటి వరకు నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్ పరిశీలించారు.పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని,సకాలంలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### 30 నుంచి డిసెంబర్ 2 వరకు నామినేషన్లకు అవకాశం

### జెడి మల్లంపల్లి ఎంపీడీవో ఎండి రహీముద్దీన్

జెడి మల్లంపల్లి (సూర్య మేజర్ న్యూస్): ములుగు జిల్లాలోని మల్లంపల్లి మండలంలో ఉన్న 10 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 90 వార్డుల ఎన్నికల నిర్వహణకు మండల ఎన్నికల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నవంబర్ 30న నుంచి డిసెంబర్ 2 వరకు నామినేషన్ల స్వీకరణ పూర్తవుతుంది . ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు మండల ఎంపీడీవో ఎండి రహీముద్దీన్ తెలిపారు. ఈ మేరకు మండలంలో మూడు క్లస్టర్లు ఏర్పాటు చేసి, ఆయా కేంద్రాల్లో గ్రామ పంచాయతీల వారీగా నామినేషన్లు స్వీకరించనున్నారు. మల్లంపల్లి క్లస్టర్ లో మల్లంపల్లి(12 వార్డులు), మద్. గొసేపల్లి (10 వార్డులు),దేవనగర్ ( 8 వార్డులు), భూపాలనగర్ క్లస్టర్ లో భూపాలనగర్ (10 వార్డులు),శివతండా (8 వార్డులు), శ్రీనగర్ (8 వార్డులు),రామచంద్రాపురం క్లస్టర్ లో రామచంద్రాపురం (10 వార్డులు), గుర్తురు తండా( 8 వార్డులు),కొడిశాలకుంట (8 వార్డులు),ముద్దునూరు తండా (8 వార్డులు) మొత్తం 34 వార్డులకు నామినేషన్ల స్వీకరించరున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

## పరకాల ఎమ్మెల్యే - రేవూరి ప్రకాష్ రెడ్డి

గీసుగొండ నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య)అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఎలుకుర్తి గ్రామంలో నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్య క్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం గీసుగొండ మండలంలోని ఎలుకుర్తి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని,రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వీట్ తినిపించి,శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకు న్నారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.గత ప్రభుత్వంలో శిలాఫలకాలికే పరిమితమయ్యారని, కాంగ్రెస్



ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని,ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# టిపియూఎస్ నూతన కార్య వర్గం ఎన్నిక





చిట్యాల, నవంబర్ 28 మేజర్ న్యూస్: టి.పి.యు.ఎస్ చిట్యాల మండల శాఖ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సట్లపల్లి మధు, లకుం రంజిత్ కుమార్ లు ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు కొడకండ్ల శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం టిపియూఎస్ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. పెండింగ్ డి.ఏ లను వెంటనే విడుదల చేసి సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. పిఆర్సిని సాధ్యమైనంత తొందరగా అమలు చేయాలని, 317 బాదితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో దశల వారి నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశం లో గొప్పగాని భాస్కర్, బుర్ర సదయ్య, కానుగుల రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ పూలే




## వరంగల్ బార్ అధ్యక్షులు సుధీర్

వరంగల్ లీగల్ 28 నవంబర్: మేజర్ న్యూస్ (సూర్య) అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ పూలే అని వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్ అన్నారు. వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని న్యాయవాదుల అంబేద్కర్ సమావేశ మందిరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించిన అనంతరం బార్ అధ్యక్షులు వలుస సుదీర్ మాట్లాడుతూసమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధికోసం జీవితాంతం పోరాడిన పూలే సేవలను స్మరిస్తూ, న్యాయం, సమానత్వం, విద్య,మూడు లక్ష్యాలతో పూలే చేపట్టిన సంస్కరణలు నేటి వ్యవస్థకు కూడా అవసరమంటూ ఆయన చూపిన దారిలో నడవాలని పిలుపునిచ్చారు.మహిళా విద్య, బాలికల సాధికారత, శూద్రాతిశూద్రుల ప్రగతి కోసం జీవిత పర్యంతం ఆయన చేసిన నిస్వార్ధ కృషి పూలేని భారత చరిత్రలో చిరస్మరణీయం చేసిందన్నారు.పూలే దాదాపు రెండువందల సంవత్సరాల క్రితం జన్మించి నాటి వ్యవస్థలో వున్న సామాజిక అణిచివేతపై, అసమానతలపై తిరగబడి ప్రజలను చైతన్య పరిచిన తొలి సాంఘీక సంస్కర్త అంటూ, పూలేను అంబేద్కర్ కూడా తన గురువుగా ప్రకటించుకున్నారని, మహిళా విద్య, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల అభివృద్ధికోసం పూలే చేసిన సేవలను కొనియాడారు. పూలే చూపించిన మార్గం న్యాయవ్యవస్థలోనూ సమానత్వం, న్యాయం వంటి విలువలను మరింత బలపరుస్తుందటూ సీనియర్ న్యాయవాదులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయాకర్ ,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మైదం జయపాల్, ప్రధాన కార్యదర్శి దండా పంతుల రమాకాంత్, సంయుక్త కార్యదర్శి మునిపట్ల శ్రీధర్ , మహిళా సంయుక్త కార్యదర్శి శశిరేఖ, కార్యవర్గ సభ్యులు ఇజ్జగిరి సురేష్, కళకోట్ల నిర్మల జ్యోతి, సీనియర్ న్యాయవాదులు కల్వల అంబరీష్ , దాసరి ప్రేమసాగర్ ,కోటేశ్వర్ రావు, గంధం శివ, గుడిమల్ల రవికుమార్, మట్టెవాడ విజయ్ కుమార్, సూరం నరసింహస్వామి,అయిత ప్రసాద్,సాయిని నరేందర్, గురిమిళ్ల రాజు, జన్ను పద్మ , రాచకొండ ప్రవీణ్, సిద్ధు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కుంభం రాజిరెడ్డి కుటుంబాన్ని పరామర్శ

## రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి



మల్హార్, నవంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : మల్హార్ రావు మండలంలోని కొయ్యూరు గ్రామంలో శుక్రవారం కుంభం రాజి రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా వారి కుటుంబాన్ని తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట జిల్లా రెడ్డి గాండ్ల సంఘం అధ్యక్షులు అయిత కరుణాకర్ రెడ్డి ,బాపు రెడ్డి , పోషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ అవగాహనా పెంచుకోవాలి

## ములుగు ప్రభుత్వ వైద్య కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ చంద్ర శేఖర్

ఏటూరునాగారం, నవంబర్ 28 (మేజర్ న్యూస్ సూర్య): పాఠశాల విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవాలని ములుగు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ జిల్లా స్థాయి పరీక్ష పోటీలు జడ్పిహెచ్ఎస్ ఏటూరు నాగారం పాఠశాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ చంద్రశేఖర్ విద్యార్థులను ఉద్దేశించి కీలక ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంచుకోవాలని, శాస్త్రీయ వైఖరులు కలిగి ఉండాలని, హేతుబద్ధంగా ఆలోచన చేయాలని, మూఢనమ్మకాలను వదిలిపెట్టాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సైన్స్ ను జీవితంలో అన్వయించుకోవాలని ప్రతి ప్రశ్నకి సైన్సు సమాధానం చెబుతుందని తెలియజేశారు. నేటి యాంత్రిక సమాజంలో ఆకస్మిక గుండెపోటు మరణాలు అధికంగా ఉన్నాయని ప్రతి ఒక్కరు సిపిఆర్ పరీక్షలు చేయడం తప్పకుండా నేర్చుకోవాలని, ప్రజలకు అత్యవసరమైనప్పుడు సేవలు అందించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ క్రమంలో విద్యార్థులకు సిపిఆర్ పరీక్ష ఎలా చేయాలో నేర్పించారు. చెకుముకి పరీక్షలకు జిల్లా నలుమూలల నుండి 40 పాఠశాలల విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన వారు పాల్గొన్నారు. ఈ పరీక్షలలో తెలుగు విభాగం నుంచి జడ్పిహెచ్ఎస్ అలుబాక,




ఇంగ్లీష్ విభాగం నుండి జడ్పిహెచ్ఎస్ ఏటూరు నాగారం, ప్రైవేట్ స్కూల్స్ విభాగం గోవిందరావుపేట మండల కేంద్రానికి చెందిన మెరిట్ స్కూల్ పాఠశాల విద్యార్థులు, టీజీఎంఎస్ బండారుపల్లి, పాఠశాల లు రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు అర్హత సాధించారు. వీరంతా కరీంనగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు కొయ్యడ మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచి కలిగి ఉండాలని, మూఢనమ్మకాల నుంచి దూరంగా సమాజాన్ని కాపాడే విధంగా ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డి



శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని మండలాల నుండి నాలుగు పాఠశాలల చొప్పున 40 పాఠశాలలు జిల్లా నలుమూలల నుండి రావడం చాలా సంతోషమని, ఉపాధ్యాయులు, హెడ్మాస్టర్లు అందరు సహకారంతోటి ఇంత గ్రాండ్ సక్సెస్ గా ఈ జిల్లాస్థాయి చెకుముకి పోటీలు నిర్వహించడం చాలా సంతోషమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు కలకోట్ల నరేష్ రెడ్డి, చెకుముకి జిల్లా కన్వీనర్ పల్లె నాగరాజు, మహిళా సమత సొసైటీ కన్వీనర్ యమునా, పర్యావరణ సబ్ కమిటీ కన్వీనర్ అనిత, హెడ్మాస్టర్ రేవతి, అలుబాక హెడ్మాస్టర్ వెంకటరావు, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు పోడెం సమ్మయ్య, కొగిలా శ్రీరంగం, రేగా నరేందర్ కుమార్, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయులు కిరణ్, ప్రేమ్ కుమార్, రమేష్, నర్సింహారావు, నాయీముద్దీన్, వెంకన్న, పాపయ్య, శశిధర్, మౌనిక, వెంకటేష్, శ్రీనివాస్, సుమలత, భాగ్యలక్ష్మి, 40 పాఠశాలల నుండి విద్యార్థులను తీసుకుని వచ్చిన గైడ్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్‌ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు




## - ఎస్సై పిల్లల రాజు

దంతాలపల్లి, నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య),:స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు పిలుపు నిచ్చారు.శుక్రవారం మండలంలోని దాట్ల గ్రామంలో స్థానిక నాయకులు,గ్రామస్తులతో ఎన్నికల పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సామరస్యంగా ఎన్నికలు జరిగేలా గ్రామస్తులు ఉండాలని,గత ఎన్నికలలో జరిగిన చిన్న చిన్న గొడవల లాంటివి మరల జరగకుండా,అల్లర్లు,గొడవల్లో పాల్గొనకుండా సవ్యంగా ఎన్నికలు జరిగేలా ఉండాలని సూచించారు. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో బెల్ట్ షాపులపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు.చెక్ పోస్ట్ వద్ద 24 గంటల పాటు తనిఖీలు నిర్వహిస్తున్నామని, మద్యం,డబ్బులు పట్టుబడినట్లయితే సీజ్ చేస్తామని తెలిపారు.గ్రామాలలో ప్రజలకు ఇబ్బంది కలిగే చర్యలకు ఎవరైనా పాల్పడితే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకు గ్రామాలలోని ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.




# సామాజిక ఉద్యమాలకు స్ఫూర్తి
# మహాత్మా జ్యోతిరావు పూలే

## - గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గూగులోత్ కిషన్ నాయక్

మహబూబాబాద్ నవంబర్ 28మేజర్ న్యూస్ (సూర్య): సామాజిక ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే అని గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు కిషన్ నాయక్ అన్నారు.శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే 135 వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గిరిజన సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బా పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభివృద్ధి కోసం,వారికి విద్యాభివృద్ధి కోసం తమ జీవితాంతం కృషిచేసిన మహనీయులు, విద్యాప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు.మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య మాత్రమేనని భావించి విద్యాభివృద్ధికి, మూఢనమ్మకాల కు వ్యతిరేకంగా బాల్యవివాహాలకు వ్యతిరేకంగా బాధితుల పక్షాన నిలబడి పోరాడిన పూలే దంపతుల కృషి అనిర్వచనీయమన్నారూ.స్త్రీ అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని,బాలికల విద్య కోసం తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పించి మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది ప్రత్యేక పాఠశాలలను స్థాపించి విద్యాజ్యోతిని అందించిన విద్యా ప్రదాత జ్యోతిరావు పూలే కు ఘనంగా నివాళు లర్పించాల్సిన అవసరం ఉందని, ఆయన ఆశయాల సాధనకు కట్టుబడి వాటిని కొనసాగించేందుకు కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. అనంతరం విద్యార్థులకు పూలే, అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఫీరో జ్ గణేష్ , కె వీ పీ ఏస్ జిల్లా నాయకులు కుర్ర మహేష్, విద్యార్థి సంఘం నాయకులు పోలేపాక వెంకన్న, విద్యార్థులు పాల్గొన్నారు.



# వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి

## - ఆర్టీసీ ఆర్ఎం విజయభాను



మహబూబాబాద్ నవంబర్28మేజర్ న్యూస్ (సూర్య) శీతాకాలంలో బస్సులు నడిపే డ్రైవర్లు పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ విజయభాను అన్నారు.శుక్రవారం వరంగల్ రీజినల్ మేనేజర్ గౌరవ విజయభాను మహబూబాబాద్ డిపోను సందర్శించారు.డిపోలో పలు సెక్షన్లలో పర్యటించి పలు సూచనలు చేశారు.అనంతరం అత్యధిక కేఎంపిఎల్ తీసుకొచ్చిన ఆర్టీసీ ఉద్యోగస్తులను శాలువాతో సన్మానించి, అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగస్తులు చలికాలంలో వాహనాలను నడిపినప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.సెట్టర్, మంకీ క్యాప్, చేతులకు బ్లౌజులు వేసుకోవాలని అన్నారు.ఉత్తమ కేఎంపిఎల్ తీసుకురావడం కొరకు ప్రతి ఒక్క డ్రైవర్ కృషి చేయాలని,హైమోస్ట్ ఇపికే తీసుకురావడం కొరకు కండక్టర్లు కూడా తమ వంతు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ వి .కళ్యాణి, ఆర్ఎం ఆఫీస్ సీఐ జనరల్ సరస్వతి,డిపో సూపర్డెంట్ పి శ్రీమన్నారాయణ,ఎం ఎఫ్ పాపిరెడ్డి, డిపో సూపర్వైజర్స్ ,ఆఫీస్ సిబ్బంది,సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సర్పంచ్ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవడం ఖాయం

## - బిజెపి మానుకోట జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు





దంతాలపల్లి, నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో మానుకోట జిల్లా అధ్యక్షులు వలపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో జిల్లాలోని ఎక్కువ శాతం సర్పంచ్ అభ్యర్థులు భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలవడం ఖాయం అన్నారు. గ్రామాల్లో ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని అన్నారు. గ్రామాల అభివృద్ధి కావాలంటే భారతీయ జనతా పార్టీని గెలిపించాలని కోరారు. నేరుగా కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామ పంచాయతీలకు నిధులు ఇస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. 14, 15 ఫైనాన్స్ పూర్తిస్థాయిలో కేంద్రం నుండి గ్రామ పంచాయతీలకు ఇస్తుందన్న విషయాన్ని గ్రామ ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వంతోనే సాధ్యం అన్నారు. దంతాలపల్లి మండల కేంద్రంలో భారీ మెజార్టీతో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చీకటి మహేష్ గౌడ్ గెలవడం ఖాయం అన్నారు.గ్రామ పంచాయతీ పై కాషాయ జెండా ఎగరవేస్తామన్నారు. ఈ సమావేశంలో బిజెపి మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శిలు చీకటి మహేష్ గౌడ్,గడ్డం అశోక్ కుమార్,మండల అధ్యక్షులు గుండగాని భరత్ గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, డిస్టిక్ కౌన్సిల్ సభ్యురాలు సారెడ్డి రాని రెడ్డి, నియోజకవర్గ నాయకులు దాసరి మురళి, కారుపోతుల ఉప్పలయ్య, ప్రవీణ్, సత్యనారాయణ,భీష్మ,సందీప్ ప్రేమ్,రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సామాజిక సమానత్వం సాధ్యం

## - కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి



మహబూబాబాద్ నవంబర్ 28మేజర్ న్యూస్ (సూర్య) విద్యతోనే సామాజిక సమానత్వం సాధ్యమౌతుందని కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూడ్డెల రాంమూర్తి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.అనంతరం చీపిరి యాకయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ స్త్రీల కోసం దేశంలోనే ప్రథప్రథమంగా పాఠశాలలు స్థాపించి విద్య వ్యాప్తి ద్వారా వారిని ధ్యాస విముక్తిని చేసేందుకు కుల వివక్షను సాంఘిక దోపిడిని మూఢనమ్మకాలను వాటికి కేంద్రబిందువైన బ్రాహ్మణ ఆధిపత్యాన్ని బద్దలు కొట్టేందుకు తిరుగుబాటు బావుటాను ఎగరవేసిన తొలితరం సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు.నిన్న మొన్నటి వరకు దేశంలో విద్య అగ్రకులాల గుప్త సొత్తుగా ఉండేదని స్త్రీలైతే ఏ కులాని చెందిన వారైనా నాలుగు గోడల మధ్య బంధీలుగా పడి ఉండాల్సిందే విద్య మీద రాజ్యం మీద మతం మీద బ్రాహ్మణులదే తిరుగులేని పెత్తనం, ఆచారాలు సాంప్ర దాయాలు ధర్మం న్యాయమంటూ వారు బోధించే నీతులన్నీ వారి ఆధిపత్యం కొరకే అన్నట్టు నడిచిన కష్టమైనా ఆనాటి కాలంలోనే సమానమైన మరో సమాజం కోసం నడు బిగించిన పూలే ఎంతో సాహసపేతంగా నిమ్న కులాల కోసం, స్త్రీల కోసం పాఠశాలలను నెలకొల్పి వారి కొరకు తన భార్య సావిత్రిబాయికి చదువు చెప్పి ఆమెను టీచర్ గా తీర్చిదిద్దారని అన్నారు. అంతేకాకుండా సతీ సహగమనాన్ని, అంటరానితనాన్ని పురోహిత వ్యవస్థను నిర్మూలించేందుకు ఉద్యమించారని, వితంతు వ్యూహాలను ప్రోత్సహించాడు కార్మిక కర్షకుల హక్కులు సంఘసంస్కరణ కోసం దళితులపై తరతరాలుగా సాగుతున్న బ్రాహ్మణీయ దోపిడీని ఎదిరిస్తూ తుది వరకు నిలబడ్డ గొప్ప వ్యక్తి పూలే అని కొనియాడారు.పూలే జీవితం పోరాటం తదనంతర కాలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి ఎందరో మహనీయులకు స్ఫూర్తినిచ్చింది హిందూ మతోన్మాదం మత భక్తే దేశభక్తి అనే కొత్త వాదనతో తిరిగి అడగవేందుకు ప్రయత్నిస్తున్న ప్రస్తుత తరుణంలో ఇలాంటి పూలే యొక్క ఆలోచనలు నేటి యువతరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ చేపూరి గణేష్, మచ్చ వెంకన్న, పులిపాక నాగరాజు, కందుకూరి రాంబాబు, శ్రీను పాల్గొన్నారు.

# నవయుగ వైతాళికుడు మహాత్మా జ్యోతిబాపూలే





కేసముద్రం,నవంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): నవయుగ వైతాళికుడు మహాత్మ జ్యోతిబాపూలే అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాలు,తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ, కల్వల జిల్లా పరిషత్ హైస్కూల్, కల్వల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే 135 వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. కల్వల జడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు బండారు నరేందర్, కల్లెం వీరారెడ్డి జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుమారు 150 సంవత్సరాల క్రితం అనగారిన వర్గాల ప్రజల విద్యాభివృద్ధి కొరకు, సామాజిక చైతన్యం కొరకు, సంఘసంస్కర్తగా పనిచేసినటువంటి మహెూన్నతమైన వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు.మధ్య యుగపు చీకటి కాలంలో మూఢనమ్మకాలకు, బాల్యవివాహాలకు,కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు పూలే అని అన్నారు. ప్రతి ఒక్కరూ పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు మాదిగ, వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్,ఎమ్మార్పీఎస్ నాయకులు ఎలుక శ్రీనివాస్,కాలిపాక మహేందర్,బిర్రు లక్ష్మణ్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మార్తినేని పాపారావు, రైతు సంఘం కేసముద్రం మండల అధ్యక్ష కార్యదర్శులు నీరుటి జలంధర్, బొబ్బల యాకూబ్ రెడ్డి, భూమాటి పురుషోత్తం రావు, కల్వల ప్రణయ్, కలువల జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు కల్లెం వీరారెడ్డి,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సత్య నారాయణ, సదానందం, నాగేందర్, బిక్షపతి, యాకాంబరం,రాజేంద్ర చారి ,బాలశౌ రెడ్డి , శ్రీనివాస్,పార్వతి,జుబేర్ అలీ ,రాము,ఫిజికల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్ కొప్పుల శంకర్, లింగయ్య,రాధ, లక్ష్మమ్మ, గోపి,స్వరూప,బండారి హరికృష్ణ, కృష్ణ, శ్రీదేవి, మోహనకృష్ణ, షైనాబీ,దీప పాల్గొన్నారు.





# డీసీసీ నూతన అధ్యక్షురాలు డాక్టర్ భూక్య ఉమ మురళి నాయక్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



కేసముద్రం,నవంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ మహబూబా బాద్ జిల్లా నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ సతీమణి డాక్టర్ భూక్య ఉమా మురళి నాయక్ ను శుక్రవారం కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ అధ్యక్షులు చిట్ల సంపత్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాసాడి శ్రీనివాస్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు.

# ఒక్క అవకాశం ఇచ్చి మీ ఆడబిడ్డను ఆశీర్వదించండి

- గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసి చూపిస్తా
- కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు
- సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బాతుక స్వర్ణలత







మహబూబాబాద్ నవంబర్ 28మేజర్ న్యూస్(సూర్య): ఒక్క అవకాశం ఇచ్చి మీ ఆడబిడ్డను ఆశీర్వదించి, గెలిపిస్తే కంబాల పల్లి గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసి చూపిస్తానని బాతుక స్వర్ణలత అన్నారు.శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, మండల మహిళా అధ్యక్షురాలు బాతుక స్వర్ణలత సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు తమ అనుచరులతో కలిసి ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంబాలపల్లి గ్రామ సర్పంచ్ గా అన్ని అర్హతలు ఉన్న తనను ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఒక్క అవకాశం ఇచ్చి నిజాయితీ పని చేసే నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను తన సమస్యలు గా భావించి, ప్రజల పక్షాన నిలబడి పోరాడే సత్తా ఉన్న మహిళలగా,మీ ఇంటి ఆడపడుచుగా ఓటరు దేవుళ్ళు ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రావూరి నర్సింహచారి,కే రవి,వెంకటరాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సోమయ్య సమాజానికి ఆదర్శంగా నిలిచారు

## - లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బి.వీరన్న



మహబూబాబాద్ నవంబర్ 28మేజర్ న్యూస్ (సూర్య): అమరుడు చిట్యాల సోమయ్య సమాజానికి ఆదర్శంగా నిలిచారని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బి వీరన్న అన్నారు.శుక్రవారం చిట్యాల సోమయ్య మృతి చెందారు.ఆయన మరణానంతరం నేత్రాలను దానం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత్రదానంతో ఇద్దరు అభాగ్యులకు కంటి చూపు ఇవ్వవచ్చునని,మృతుడు చిట్యాల సోమయ్య మరణానంతరం నేత్రదానం చేసి అభాగ్యులకు కంటి చూపు కల్పించవచ్చారని అన్నారు. పట్టణానికి చెందిన చెప్పులషాపు యజమాని చిట్యాల సోమయ్య మృతి చెందారని,ఆయన కుటుంబసభ్యుల అనుమతితో లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ వారి సహకారంతో సోమయ్య నేత్రాలను సేకరించి హైదరాబాద్ లోని ఎల్వీ ప్రసాద్ నేత్ర పరిశోధన వైద్యశాలకు తరలిం చామని తెలిపారు. కంటి చూపు సమస్యలతో అనేక మంది బాధపడుతున్నారని, అలాంటి వారికి కంటి చూపును ప్రసాదించేందుకు మృతుల నుంచి కళ్లను సేకరిస్తున్నామని తెలి పారు. మరణాన ంతరం సోమయ్య తన నేత్రాలను దానం చేసి కంటి చూపు కోల్పోయిన వారికి కంటి వెలుగును ప్రసాదించి సమాజానికి ఆదర్శంగా నిలిచారని ఆయన సేవలను ప్రశంసిం చారు. మృతదేహాలను ఎవరు సాంప్ర దాయం ప్రకారం వారు కాల్చడం, పూడ్చడం వంటి ప్రక్రియలు చేస్తారని తెలిపారు. కానీ సమాజ హితం కోసం ప్రతి ఒక్కరు నేత్రాలు ఇచ్చిన అనంతరం ఎవరి ఆచారం ప్రకారం వారు దాతల మృతదేహాలకు అంత్యక్రియలు జరుపుకోవచ్చని అన్నారు. అంతేకాకుండా మెడికల్ కళాశాలకు డెడ్ బాడీలను కూడా దానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి కరుణాకర్ రెడ్డి, సీనియర్ సభ్యులు పీ.వీ. ప్రసాద్, సనాతన చారి, కాశీ నాథ్,మాజీ వార్డు కౌన్సిలర్లు జనార్ధన్,ఎం.డి. ఫరీద్, సోమయ్య కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

## - మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ
## - ఎన్నికల కమిషన్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలి తహసిల్దార్ దిలావర్ అబీద్ అలీ



చెన్నారావుపేట నవంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం చెన్నారావుపేట మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించే రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు జోనల్ అధికారులు, రూట్ అధికారులకు ఎంపీడీవో వెంకట శివానంద్ అధ్యక్షతన శిక్షణ సమావేశం జరిగింది.మాస్టర్ ట్రైనర్ పిన్నింటి బాలాజీ రావు ఎన్నికల శిక్షణ ఇచ్చారు. సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, తహసిల్దార్ దిలావర్ అబీద్ అలీ, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీడీవో వెంకట శివానంద్ ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది చేపట్టాల్సిన చర్యలను సమగ్రంగా విశదీకరించారు. మొదట స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ తో పాటు ముఖ్య అతిథులు ప్రసంగిస్తూ, గ్రామపంచాయతీ ఎన్నికలు గ్రామాభివృద్ధికి మూలస్తంభం అని, ప్రతి ఓటరుకు ఓటు హక్కు పవిత్రమైన బాధ్యత అని అన్నారు. ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించడానికి సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బందికి శిక్షణ, బూత్ వారీగా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాల సమీకరణపై అధికారులు శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.తహసిల్దార్ దిలావర్ అబీద్ అలీ.. ఎన్నికల నిబంధనలు, ఎన్నికల కోడ్ అమలుపై స్పష్టమైన మార్గదర్శకాలను అందించారు. ఎన్నికల సమయంలో ప్రతి అభ్యర్థి, కార్యకర్త, ఓటరు తప్పనిసరిగా ఎన్నికల నియమాలను పాటించాలని సూచించారు. ప్రతీ గ్రామంలో రాజకీయ ప్రేరేపణ లేకుండా ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.చట్టవ్యవస్థ పటిష్టంగా నిర్వహించడానికి అన్ని పోలీసు బలగాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఎన్నికల కాలంలో ఎటువంటి అక్రమ చర్యలు, బెదిరింపులు, మూక దాడులు, మద్యం పంపిణీ, డబ్బు పంపిణీ వంటి వాటిని తీవ్రంగా అణచివేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు, స్ట్రైకింగ్ ఫోర్సులు, రాత్రి పహారాలు తదితర అంశాలపై వివరించారు. ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగ అని, ప్రతి గ్రామంలో అధికార యంత్రాంగం సమర్థవంతంగా పని చేసి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. ప్రాథమిక, తుది ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్లు, సిబ్బంది నియామకాలు, అవసరమైన సామగ్రి పంపిణీ వంటి అంశాలపై తగిన ఏర్పాట్లు చేసామన్నారు.మండలంలోని అన్ని గ్రామాల్లో తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని,ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకోవడానికి ప్రజలంతా సహకరించాలని కోరారు.మాస్టర్ ట్రైనర్గా పాల్గొన్న పిన్నింటి బాలాజీ రావు ఎన్నికల ప్రక్రియ, స్టేజి వన్ రిటర్నింగ్ అధికారుల బాధ్యతలు, నామినేషన్ ప్రక్రియ, అధికారులు తీసుకోవాల్సిన వివిధ చర్యలపై సమగ్రంగా వివరించారు.. ఎలాంటి సమస్య వచ్చినా నిబంధనల ప్రకారం చట్టబద్ధంగా పరిష్కరించు కోవాల్సిన విధానం గురించి కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ విభాగాల అధికారులు, పోలింగ్ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కటాక్షపూర్ లో సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ



ఆత్మకూరు నవంబరు 28, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలో కటాక్షపూర్ గౌస్ పల్లి ఇరు గ్రామాల గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం కంఠమహేశ్వర స్వామి వారాకి పూజలు నిర్వహించి హెూమం జరిపించారు. ఈ కార్యక్రమంలో విగ్రహావిష్కరణలో బోనే పెల్లి రఘుపతి రెడ్డి, దుంపలపల్లి బుచ్చిరెడ్డి,కేశెట్టి ప్రభాకర్, విడియాల సుజిత్ రావు, అజయ్ రావు, మేకల ప్రశాంత్,సుంకరి రాజు, మాజీ సర్పంచ్ మచ్చిక యాదగిరి గౌడ్, సొసైటీ చైర్మన్ రవి గౌడ్, పుట్ట నాగరాజు, ముంజాల కుమారస్వామి, మల్లయ్య, బత్తిని మనోజ్, సునీల్, మచ్చిక బాబు, రవి, నరేష్ గౌడ కులస్తులూ మహిళలు పాల్గొన్నారు.

# షార్ట్ ఫిలిం కవర్ సాంగ్ విడుదల

## - షార్ట్ ఫిలింలో నటించిన చిన్నారులకు అభినందనలు
## - ఎస్సై పిల్లల రాజు





దంతాలపల్లి,నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన అనపర్తి వీరన్న కుమారుడు అనపర్తి శ్రీ విరాట్ తో షార్ట్ ఫిలిం డైరెక్టర్ రంజిత్ బొప్పని బల్లి మూవీలో జాలాకారి అనే సాంగ్, కవర్ సాంగ్ ను తీశారు.శుక్రవారం ఈ సాంగ్ పోస్టర్ను స్థానిక ఎస్సై పిల్లల రాజు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నప్పటినుండే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని,షార్ట్ ఫిలింలో నటించిన చిన్నారులకు అభినందనలు తెలిపారు.డైరెక్టర్ మాట్లాడుతూ ఈ సాంగ్ షూటింగ్ దాట్ల, దంతాలపల్లి, తొర్రూరు, గ్రామాలలో తెరకెక్కించడం జరిగింది. ఈ వీడియో సాంగ్ నాచురల్ స్టార్స్ 143 అనే యూట్యూబ్ ఛానల్లో యూట్యూబ్ లో అప్లోడ్ చెయ్యడం జరుగుతుంది.కావున అందరూ ఈ యొక్క ఛానల్ ను సబ్స్క్రైబ్ చేసుకోగలరని మా ఛానల్ ని సపోర్ట్ చేయగలరని కోరారు.ఈ సాంగ్ తీయడానికి సహకరించిన సెయింట్ మేరీ స్కూల్ యాజమాన్యానికి,ఫ్లవర్ షాప్స్ యజమానులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.సాంగ్ లో నటించిన నటీ నటులు హీరోగా అనపర్తి శ్రీ విరాట్,హిమజ హీరోయిన్ గా,అనపర్తి శ్రీహర్ష హీరో ఫ్రెండ్ గా, లుదియా హీరోయిన్ ఫ్రెండ్ గా, హీరోయిన్ ఫాదర్ గా అనపర్తి వీరన్న,మిగతా పిల్లలు ఫ్రెండ్స్ గా నటించడం జరిగింది.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ రామారావు,కానిస్టేబుల్ ఆకుల గణేష్, కానిస్టేబుల్ లోకేష్,మహిళా కానిస్టేబుల్స్ జ్యోతి,స్వాతి, పూజిత,మీడియా మిత్రులు ఆంధ్రప్రభ రిపోర్టర్ పంతం విజయందర్,రిపోర్టర్ శ్రీనివాస చారీ,శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

# కైలాష్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలి

## - శాయంపేట మండల పద్మశాలి సంఘ నాయకులు



శాయంపేట, నవంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పద్మశాలి కులస్తులపై చేసిన అణిచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని, కైలాష్ పద్మశాలి కి బహిరంగ క్షమాపణలు చెప్పాలని శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మండల పద్మశాలి సంఘ అధ్యక్షులు వంగరి సాంబయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి కులస్తులను గుర్తించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షుడిగా కైలాష్ పద్మశాలిని నియమించిందని, అందుకు గాను కైలాష్ పద్మశాలి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలుపుదామని వెళ్లారని ఈ సందర్భంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కైలాష్ పద్మశాలి పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అసబ్య పదజాలంతో దూషించారని, నీవు ఎలా పనిచేస్తావో చూస్తాననిదని, డిసిసి పదవి నుంచి తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లెటర్ రాయడంపై తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సమాజం ఖండిస్తుందని అన్నారు. అగ్రకులాల దౌర్జన్యాన్ని ఖండిస్తూ రాష్ట్ర రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలి సోదరులు నిరసనలు తెలియజేయాలని కోరారు. పద్మశాలి సంఘటితంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దౌర్జన్యాలను ఖండించాలని, కైలాస్ కు బహిరంగ క్షమాపణలు చెప్పేంతవరకు పోరాటం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు చిందం రవి, దిడ్డి ప్రభాకర్, వనం దేవరాజు, బూర లక్ష్మి నారాయణ, బాసని విద్యాసాగర్, తుమ్మ ప్రభాకర్, వలుపదాసు చెంద్రమౌళి, దాసరి రవీందర్, దిండుగాల రమేష్, గొట్టిముక్కుల రమేష్,రంగు ఐలుమల్లు,రామకృష్ణ, జగన్నాధం, పద్మశాలి లు పాల్గొన్నారు.

# ఘనంగా పూలే వర్ధంతి వేడుకలు



శాయంపేట, నవంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య : బడుగు బలహీన వర్గాల ప్రజల్లో విద్యతో వెలుగులు నింపిన మహాత్ముడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శు క్రవారం పూలే వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, సమానత్వం,న్యాయం నేటి సమాజ నిర్మాణానికి మార్గదర్శకం అని,విద్యా వెలుగులతోనే ప్రతి ఒక్కరికి సామాజిక సమానత్వం అందుతుందని నమ్మిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ,బీసీ,బడుగు బలహీన వర్గాల పిల్లల చదువు కోసం అనేక సౌకర్యాలు పాఠశాలలో కల్పిస్తుందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, ఆబ్బు ప్రకాశ్ రెడ్డి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి,చిందం రవి,పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు నిలిపివేత

తరిగొప్పుల నవంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : తరిగొప్పుల మండలంలోని అక్కరాజు పల్లి గ్రామంలో గతంలో నిర్మించిన డబుల్ బెడ్ ఇండ్ల పట్టాలు సర్టిఫికెట్లను ఇటీవల కొంతమంది లబ్ధిదారులకు అధికారులు పంపిణీ చేశారు అయితే అయితే అందులో అవకతవకలు ఉన్నాయని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టా సర్టిఫికెట్ యొక్క లబ్ధిదారుల ఎంపిక విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించలేదని గతంలో పంపిణీ చేసిన 22 ఇండ్ల పట్టా సర్టిఫికెట్లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు గృహ నిర్మాణ అధికారులు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి బిజెపి బలపరిచిన అభ్యర్థులనే గెలిపించండి

## - మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిన్నే మొగిలి

శాయంపేట, నవంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య : గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించుకుని గ్రామాలను ప్రగతి పదం వైపు తీసుకువెళ్లాలని బిజెపి పార్టీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శాయంపేట మండలంలో మూడవ విడతలో జరగనున్న స్థానిక సంస్థల సర్పంచ్ మరియు వార్డు సభ్యులను బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. గ్రామపంచాయతీలకు వచ్చే నిధులలో ఎక్కువగా కేంద్రాన్ని పాలిస్తున్న, గ్రామాలు అభివృద్ధి చెందాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం దృఢ నిశ్చయముతో ఉందని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి చెందుతుందనే నినాదంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు. గ్రామాల అభివృద్ధి వేగవంతంగా జరుగుతాయని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేశారని, రెండు సంవత్సరాలుగాఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామ పంచాయతీలకు వచ్చే గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చకుండా స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేస్తుందని ఈ ఎన్నికలలో బలపరిచిన అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఓడించి ప్రజలు తగిన గుణపాఠంపాఠం చెప్పాలని కోరారు. బిజెపి అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త కృషి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా ఉపాధ్యక్షురాలు కోడెపాక స్వరూప, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, నాయకులు భూతం తిరుపతి, మామిడి విజయ్,బాసని విద్యాసాగర్, వనం దేవరాజు, గడ్డం రమేష్,మోత్కూరి సత్యనారాయణ, కొత్తపల్లి శ్రీకాంత్,లడే శివ, మంద సురేష్, కోమటి రాజశేఖర్, మేకల సుమన్, వంగరి శివ, కుక్కల మహేష్,ఎర్ర రాకేష్ రెడ్డి,వంగల భాస్కర్ రెడ్డి, పున్నం సాంబయ్య, సీతారాం రెడ్డి, ఎర్ర తిరుపతిరెడ్డి, మూడెడ్ల పైడి, మంద మధు, చెక్క దినేష్, కొంగరి సుధాకర్, మైల ప్రమోద్, కన్నెబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# దీక్షా దివాస్ ను ఘనంగా నిర్వహించాలి

## - మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట నవంబర్28 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ చరిత్రలో గొప్ప ఘట్టానికి గుర్తు దీక్షా దివాస్ అని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ఆదేశానుసారం 29న దీక్షా దివాస్ కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. దశాబ్దంన్నర క్రితం,పార్టీ అధినేత కె.సి.ఆర్ తెలంగాణ వచ్చుడో.. కెసిఆర్ సచ్చుడో'... అనే గొప్ప త్యాగ నిరతితో దీక్షను చేపట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని గుర్తు చేశారు.తెలంగాణ చరిత్రలో ఘనమైన ఈ ఘట్టాన్ని పురస్కరించుకొని దీక్షా దివాస్‌ను పెద్దఎత్తున నిర్వహించాలని పార్టీ శ్రేణులకు, నియోజకవర్గ ప్రజలకు పెద్ది సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# బిజెపికి అవకాశం కల్పించండి

# అభివృద్ధి చేసి చూపిస్తాం

- తోట రేణుక సురేష్
- బీజేపీ సర్పంచ్ అభ్యర్థిగానామినేషన్ దాఖలు చేసిన తోట రేణుక సురేష్



నెల్లికుదురు నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) కేంద్ర ప్రభుత్వం అందించేఅభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామాలలోకి చేరాలంటేభారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందనితోట రేణుక సురేష్ అన్నారు.శుక్రవారంమండలంలోనినైనాల సర్పంచ్ అభ్యర్థిగాభారతీయ జనతా పార్టీతరపున తోట రేణుక సురేష్ నామినేషన్ దాఖలు చేశారు.అనతరం మాట్లాడుతూభారతీయ జనతా పార్టీ గత 11 సంవత్సరాలుగాకేంద్రంలో పరిపాలిస్తూ గ్రామాలలో అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు పరుస్తూఉందని వాటిని ప్రజల్లోకి చేర్చడానికి భారతీయ జనతా పార్టీకి అవకాశం కల్పించాలని అన్నారు. వారివెంటజిల్లా సీనియర్ నాయకులుచట్ల సంతోష్,మండల నాయకులు తోటరమేష్,మండల సీనియర్ యువ నాయకులు పెరుమాండ్ల శివసాయి, ఉపాధ్యక్షులు కుక్కల ఐలయ్య,భూత్ అధ్యక్షులు చిర్ర రాజేష్, నిమ్మకంటి యాకన్న,అశోక్,సందీప్ తదితరులు ఉన్నారు.

# పాత్రికేయులకు ఏది భరోసా..!

## - వర్కింగ్ జర్నలిస్ట్ అఫ్ ఇండియా జిల్లా కో కన్వీనర్ సుమన్ రెడ్డి

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 28. పాత్రికేయులుగా పనిచేస్తున్న వారందరికీ సామాజిక పెన్షన్ల మాదిరిగా పెన్షన్ సదుపాయం కల్పించాలని వర్కింగ్ జర్నలిస్ట్ అఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా కో కన్వీనర్ సంకపల్లి సుమన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత్రికేయుల సమస్యల గురించి వారు మాట్లాడుతు సంక్షేమ పథకాలతో పేరుపొందిన తెలంగాణ రాష్ట్రంలో పాత్రికేయుల సంక్షేమాన్ని మాత్రం పక్కన పెడుతున్నట్లు ఉందని అన్నారు.ఉద్యోగ భద్రత,నెలవారీగా వేతనం వస్తుందన్న గ్యారెంటీ లేకుండా జీవితాన్ని గడిపే పాత్రికేయులు ఎక్కువగా మంది ఉన్నారనీ,మన రాష్ట్రంలో అక్షరాన్నే నమ్ముకుని ఉన్న వేలాదిమంది పాత్రికేయుల ఆర్థిక పరిస్థితి అసంఘటిత కార్మికుల కంటే తీసికట్టుగా తయారైందన్నారు. నిజానికి,మన రాష్ట్రంలో తప్ప దేశంలో మరో 19 రాష్ట్రాలు పాత్రికేయులకు పెన్షన్ పథకాన్ని అమలు చేస్తున్నాయి. మధ్యప్రదేశ్ ప్రభుత్వం అత్యధికంగా నెలకు రూ.ఇరవై వేల చొప్పున పెన్షన్. 60 ఏళ్ళు పైబడిన పాత్రికేయులకు అందజేస్తోంది.అసోం నెలకు రూ.ఐదు వేలు,ఛత్తీస్గఢ్ పది వేలు,గోవా పది వేలు, హరియాణా పది వేలు,మన పొరుగునే ఉన్న కర్ణాటక పది వేలు,కేరళ పదకొండు వేలు చెల్లిస్తున్నాయి.పంజాబ్ లో పన్నెండు వేలు, రాజస్థాన్ లో పదిహేను వేలు, తమిళనాడులో పన్నెండు వేలు,త్రిపురలో పది వేల చొప్పున విశ్రాంత జీవితం గడుపుతున్న పాత్రికేయులకు పెన్షన్స్ అందచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం వందల కోట్ల నిధులతో లక్షలమందికి సామాజిక పెన్షన్లు అందచేస్తున్నాయి.అయితే అరకొర ఆదాయంతో జీవితాన్ని గడుపుతున్న పాత్రికేయులకు పెన్షన్ వసతి కల్పించడానికి మాత్రం ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయి.తెలంగాణలో ప్రస్తుతం



అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు తన మేనిఫెస్టోలో పాత్రికేయులకు పెన్షన్ ఇస్తామంటూ వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం పట్టి పట్టనట్లు వ్యవహిరిస్తుంది.ప్రభుత్వం ఇప్పటికైనా ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్నట్లు పెన్షన్ విధానాన్ని మన రాష్ట్రంలో అక్షరాన్ని నమ్ముకొని,సమాజానికి మార్గదర్శనం చేస్తున్న పాత్రికేయులకు పాలకులు అందనివ్వాలనీ వర్కింగ్ జర్నలిస్ట్ అఫ్ ఇండియా తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్సై పరమేశ్వర్



శాయంపేట, నవంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య : స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని పోలింగ్ బూత్ లను శుక్రవారం ఎస్సై జక్కుల పరమేశ్వర పరిశీలించారు.స్థానిక పాఠశాలను సందర్శించిపాఠశాల ఉపాధ్యాయులను అడిగి పోలింగ్ సమయంలో పాఠశాలలోని వసతులను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాఠశాల ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

## ఎన్నికల సమయంలో కేసు నమోదు కాకుండా చూసుకోవాలి

- డి.ఎస్.పి తిరుమలరావు
- నామినేషన్ వేసే అభ్యర్థుల మధ్య కనీసం వందమీటర్ల తేడా ఉండేలా చూసుకోవాలి





నెల్లికుదురు నవంబర్28మేజర్ న్యూస్(సూర్య) స్థానికఎన్నికల సమయంలోఒక్కసారి కేసు నమోదు అయితే జీవితాంతం ఆకేసులు అలాగే ఉండిపోతాయని ఎన్నికల సమయంలో కేసు నమోదు కాకుండా చూసుకోవాలని డి.ఎస్.పి తిరుపతిరావు అన్నారు. శుక్రవారం మండలంలోని వావిలాల,మునిగలవీడు నెల్లికుదురునామినేషన్ సెంటర్ పరిసరాలను పర్యవేక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నామినేషన్ల గడువు ముగుస్తున్ననేపథ్యంలోఅభ్యర్థుల నడుమ వాగ్వాదాలు లేకుండా శాంతియుత వాతావరణంలో నామినేషన్లు ముగిసేలాచర్యలు చేపట్టాలని అన్నారు.అభ్యర్థికి మరో అభ్యర్థికి నడుము కనీసం100 మీటర్ల దూరం ఉండేలాచూడాలని,నామినేషన్ల గడువు రేపటితో ముగియడంతో ఎటువంటి గొడవలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.వారి వెంటఎస్సైరమేష్ బాబు, ఆర్ ఓ లు,పంచాయతీ కార్యదర్శులు,పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు

## బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



పెద్దవంగర, నవంబర్ 28, (సూర్య న్యూస్ ): పెద్దవంగర మండలంలోని చిన్నవంగర గ్రామం ఎల్.బి తండాకు చెందిన మాజీ సర్పంచ్ జాటోత్ తార పూల్ సింగ్ తల్లి సోని శుక్రవారం మరణించినందున ఆమె పార్థివ దేహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాలవేసి, నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉన్నారు.

# రెండవ రోజు విజయవంతంగా కొనసాగిన నామినేషన్ల ప్రక్రియ

## - ఎవరికి వారు గ్రామఅభివృద్ధి చేస్తామంటూ ముందుకొస్తున్న అభ్యర్థులు



నెల్లికుదురు నవంబర్28 మేజర్ న్యూస్(సూర్య) స్థానిక సంస్థల ఎన్నికల నేర్పత్యంలో మండలంలోనినామినేషన్లు దాఖలు చేసే ప్రక్రియలో ఏర్పాటు చేసిన సెంటర్లలోరెండవ రోజునామినేషన్ల ప్రక్రియ విజయవంతంగా కొనసాగింది. శుక్రవారం మండలంలోనివావిలాల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా గోగుల మమత ప్రశాంత్,బంజర గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మాలోతు బాలకృష్ణ నామినేషన్లు దాఖలు చేశారు. అనంతరం వేరువేరుగా వారు మాట్లాడుతూగ్రామ అభివృద్ధి కోసంనిరంతరం శ్రమిస్తామని,వావిలాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల నుండిమహబూబాబాద్ రహదారిని కలిపే విధంగా రోడ్డు నిర్మాణం చేపడతామని,పాఠశాల ప్రహరీ గోడను నిర్మిస్తామని,గ్రామంలోని వీధిలైట్ల సమస్యతో పాటు డ్రైనేజీల సమస్యలు లేకుండా చేస్తామని పలు అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్తామని నిరుద్యోగ యువతకుఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తామని అన్నారు. గ్రామస్తులు ఒక్కసారిఅవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మజు అనిల్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బోడ నరసయ్య,అర్జున్ రెడ్డి,మాలోతు జామ్లు, మాలోతు రాజునాయకులు తదితరులు ఉన్నారు. అనంతరం ఎంపీడీవో సింగారపు కుమార్ మాట్లాడుతూనామినేషన్ల ప్రక్రియలో భాగంగా శుక్రవారం మండలంలోని 9 సెంటర్లలో భాగంగా సర్పంచ్ అభ్యర్థికి35,వార్డు మెంబర్లకు 40 నామినేషన్లు దాఖలు అయ్యాయని తెలిపారు.



## పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ హెచ్ఆర్ఎం నందు పీహెచ్డీ పట్టా పొందిన స్వాతి

### - మహిళ సానిటరీ కార్మికుల ఆర్థిక, సామాజిక సాధికారత మీద నా పరిశోధన సమాజానికి ఉపయోగపడుతుంది

### - కాకతీయ విశ్వవిద్యాలయం లో పిహెచ్డి పట్టా పొందిన సందర్భంలో పరిశోధకురాలు ఎస్ .స్వాతి



ఆత్మకూరు నవంబరు 28, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామానికి చెందిన ఎస్. స్వాతి కాకతీయ యూనివర్సిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హెచ్ఆర్ఎం విభాగానికి చెందిన పరిశోధకురాలుగా "స్టేటస్ ఆఫ్ ఉమెన్స్ సానిటరీ వర్కర్స్ ఇన్ మున్సిపల్ కార్పొరేషన్ – ఏ స్టడీ ఆఫ్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్" అనే విశయంపై పరిశోధన పూర్తి చేసి పిహెచ్డీ పట్టా అందుకున్నారు. ఈ పరిశోధన ప్రొఫెసర్ గోపు సుధాకర్ మార్గదర్శకత్వంలో పూర్తి కాగా, పట్టా లభించిన సందర్భంగా విభాగాధిపతి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యులు, ఇతర ప్రొఫెసర్లు, విద్యార్థులు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, అదనపు కంట్రోలర్, సూపర్వైజర్ తదితరులు స్వాతిని అభినందించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆత్మకూరు విలేకరులతో పరిశోధకురాలు ఎస్ స్వాతి మాట్లాడుతూ... మహిళా శానిటరీ కార్మికుల ఆర్థిక, సామాజిక సాధికారత మీద తన పరిశోధన సమాజానికి ఉపయోగపడుతుందని, వారి జీవన ప్రమాణాలు మెరుగుప డటానికి తోడ్పడే విధంగా ఈ అధ్యయనం దోహదం చేస్తుందని తెలిపారు.


## బంగారం ఇస్తానని నమ్మించి ప్రజలను మోసం చేస్తున్న భార్యభర్తలు అరెస్ట్




పాలకుర్తి నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన సింగపురం గౌరమ్మ ఆమె భర్త సింగపురం వెంకటయ్యలు పాలకుర్తి మండలం లో మరియు చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి వారికి బంగారం దొరికిందని వాళ్లకు కొంత డబ్బులు ఇస్తే వాళ్ళు అందులో కొంత బంగారం ఇస్తానని ప్రజలను నమ్మించి వాళ్ల దగ్గర డబ్బులు తీసుకొని ప్రజలను మోసం చేస్తూ ఉండేవారు. వీరిపై గతంలో పలు కేసు లు కూడా ఉన్నాయి వీరు బొమ్మగాని పద్మ వద్ద 4,74 ,000 రూపాయలు, మంద రజిత వద్ద 6,07,000 / గాదం జయ వద్ద 5,93 100/ లు జఫర్గడ్ మండలం కోణాచలం కు సంబంధించిన సుమారు నలుగురు మహిళల వద్ద సుమారు 15 లక్షల రూపాయల వరకు బంగారం ఇస్తానని ఇదేవిధంగా మోసం చేసింది గూడూరుకు చెందిన మంద రజిత ఫిర్యాదు మేరకు పాలకుర్తి ఎస్సై డి పవన్ కుమార్ వారి పై కేసు నమోదు చేసి శుక్రవారం రిమాండ్ తరలించడం జరిగింది. ఎవరైనా ప్రజలను మోసం చేసే ఉద్దేశంతో అక్రమంగా బంగారం దొరికిందని ప్రజల వద్ద నమ్మించి మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజకుమార్ హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి రైటర్ యాకయ్యలు పాల్గొన్నారు.

## కొమురవెల్లి దేవస్థానం ఈఓ కార్యాలయం ముట్టడికి బీసీ సంఘాల పిలుపు

### - జాయ మల్లేష్





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ 28 మేజర్ న్యూస్): కొమురవెల్లి మల్లన్న దేవస్థానంలో బీసీ కులాలపై జరుగుతున్న అన్యాయాన్ని తప్పుపడుతూ ఈ నెల 30న దేవస్థానం ఈఓ కార్యాలయం ముట్టడి చేయనున్నట్లు బీసీ సంఘాలు ప్రకటించాయి. ఆలయ కమిటీ చైర్మన్ పదవి గొల్ల–కురుమలకు ఇవ్వాల్సిన చోట, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించడం ఎండోమెంట్స్ శాఖ అధికారుల దుర్వినియోగానికి నిదర్శనమని నాయకులు విమర్శించారు. ఈ నేపథ్యంలో గొల్ల, కురుమ సంఘాలు సహా బీసీ సబ్బండ ఉపకులాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చిన వారు జాయ మల్లేశ్ కురుమ,కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి,బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ కమిటీ, జనగామ జిల్లా. సెల్: 9705956103

## ఆశయాలను అనుసరించినప్పుడే జ్యోతి బాపూలేకు నిజమైన నివాళి

### -పెద్దినేని వెంకటేశ్వరరావు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 28. సంఘ సంస్కర్త, మహిళా అభ్యుదయాలకు పాటుబడిన మహాత్మ జ్యోతిబాపూలేకు వర్ధంతి సందర్భంగా దండలు వేసి నివాళులర్పించడం కాదు..ఆయన ఆశయాలను పాటిస్తూ పాటింప చేస్తూ అనుసరించడమే నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళు అవుతారని పెద్దినేని వెంకటేశ్వరరావు అన్నారు..రాజ్యాంగ రచయిత అంబేద్కర్ కి గురువులా వ్యవహరించిన జ్యోతిబాపూలే మూఢనమ్మకాలను కాదని మహిళలు చదువుకుంటే కుటుంబము,దేశము అభివృద్ధి మార్గంలో పయనిస్తుందని సంస్కరణలు తీసుకొచ్చిన మహానుభావుడని మహిళా చదువుల కోసం తన భార్యనే ఉపాధ్యాయురాలిగా నియమించి ఆడవారికి చదువు చెప్పడానికి పాటుబడిన వ్యక్తి అని వారి ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చిన గౌరవ నివాళులు అని పెద్దినేని అన్నారు.

## కొత్తపల్లిలో తొలి సర్పంచ్ నామినేషన్ దాఖలు



భీమదేవరపల్లి, నవంబర్ 28(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శుక్రవారం కొనసాగింది. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ పదవికి మొదటి నామినేషన్ దాఖలైంది. గ్రామానికి చెందిన సిఖ ప్రభాకర్ ప్రజల మద్దతు, స్ఫూర్తితో సర్పంచ్ పదవికి పోటీ చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి శశిధర్ రెడ్డికి అందజేశారు. గ్రామంలో ఎన్నికల సందడి మొదలవగా, మరిన్ని నామినేషన్లు దాఖలయ్యే అవకాశాలు ఉన్నాయని అధికారులు తెలిపారు.

# నామినేషన్స్ సందడి మధ్య ఆసక్తికర సన్నివేశం

- చిన్నారిని ఎత్తుకొని లాలించిన వెస్ట్ జోన్ డీసీపీ రాజా మహేంద్ర నాయక్
- డీసీపీ ఆప్యాయతను చూసి తల్లీ సహ అక్కడ ఉన్న గ్రామస్తులంతా సంతోషం వ్యక్తం చేశారు
- నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పర్యటించిన వెస్ట్ జోన్ డీసీపీ





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి నవంబర్ 28 మేజర్ న్యూస్) : ప్రజలతో అనుబంధం ఆకర్షణీయంగానామినేషన్ పర్యటనలో ప్రజల్లో నమ్మకం పెంచిన వెస్ట్ జోన్ డీసీపీ రాజా మహేంద్ర నాయక్ స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల నేపథ్యంలో ఈరోజు రఘునాథపల్లి సర్కిల్ పరిధిలోని పలు క్లస్టర్లను సందర్శించారు. గ్రామాల వారీగా నామినేషన్ కేంద్రాల్లో భద్రత, జనసంచారం, సౌకర్యాలు ఎలా ఉన్నాయో ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రతి కేంద్రంలో సీఐ లు, క్లస్టర్ ఎస్ఐ లు, సిబ్బందితో మాట్లాడి అవసరమైన సూచనలు ఇచ్చారు. భద్రతా నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. నామినేషన్ కేంద్రాల చుట్టూ క్రమశిక్షణ,మహిళలకు విడిగా సౌకర్యాలు,వివాదాస్పద ప్రాంతాల్లో అదనపు బందోబస్తు,క్యూలైన్ నిర్వహణపై స్పష్టమైన ఆదేశాలు పరిశీలనలో భాగంగా, ఓ గ్రామంలో నామినేషన్ కోసం వచ్చిన ఒక తల్లి తన చిన్నారితో అక్కడ నిల్చుని ఉండడం గమనించిన డీసీపీ వెంటనే ముందుకెళ్లి చిన్నారిని ఎత్తుకుని ముద్దాడారు. చిన్నారిని ఎత్తుకుని చిరునవ్వుతో మాట్లాడుతూ అతన్ని ఆదరించిన ఆ క్షణం అక్కడి ప్రజల్లో మంచి అనుభూతిని కలిగించింది. డీసీపీ గారి ఆప్యాయతను చూసి తల్లి సహా అక్కడ ఉన్న గ్రామస్తులంతా సంతోషం వ్యక్తం చేశారు. పోలీసు అధికారులు, సిబ్బంది కూడా ఆ సమయంలో చిరునవ్వులు చిందిస్తూ ప్రజలతో కలిసి మమేకమయ్యారు. గ్రామస్తులు భద్రతా ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేస్తూ, "ఎన్నికలు శాంతియుతంగా జరగడానికి పోలీసులు చేసే కృషి అభినందనీయం అని చెప్పారు. ఈ పర్యటనతో ఎన్నికల సమయంలో పోలీసులు ప్రజలకు దగ్గరగా ఉంటారన్న నమ్మకం పెరిగింది. గ్రామాల్లో శాంతి భద్రతలపై ప్రజల్లో భరోసా పెరిగింది. అధికారుల మానవతా కోణం కనిపించి స్థానికులు మరింతగా పోలీసులపై విశ్వాసం పెంచుకున్నారు. ప్రజలతో అనుబంధం, భద్రతా నిర్వహణ పట్ల కమిట్‌మెంట్ ఈ రెండు కోణాలు వెస్ట్ జోన్ డీసీపీ రాజా మహేంద్ర నాయక్ పర్యటనను ప్రత్యేకంగా నిలబెట్టాయి.



# సీతారాంపురం రిజర్వేషన్ కేటాయింపులో సంచలనం

- 599 బిసి ఒసి ఓట్లు ఉన్నా ఎస్టీ కోటా ఎలా?
- ఎన్నికల కమిషనర్ ఎన్నికల అధికారిని కలిసి తాదూరి సంపత్

నెల్లికుదురు నవంబర్ 28 మేజర్ న్యూస్( సూర్య) మండలంలోని సీతారాంపురం గ్రామ రిజర్వేషన్ కేటాయింపులో తీవ్ర అసంగతి చోటుచేసుకుందని తాదూరి సంపత్ తెలిపారు. గ్రామ సమస్యపై గ్రామ యువకులు తాదూరి సంపత్, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఐఏఎస్‌ను కలిసి వివరాలు వెల్లడిస్తూ వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో మొత్తం 728 ఓట్లలో 599 ఓట్లు బిసి ఒసి వర్గాలవే కావడం స్పష్టమైన మెజారిటీని చూపిస్తుంది. మరోవైపు ఎస్టీ వర్గానికి ఉన్నవి కేవలం 129 ఓట్లు మాత్రమే. ఈ గణాంకాలు అందరికీ స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, రిజర్వేషన్ నేరుగా ఎస్టీ కేటగిరీకి వెళ్లిపోయిందంటే ఇది ఎలా న్యాయం అవుతుందని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. గ్రామానికి ఉన్న అసలు ప్రజాసంఖ్య, సామాజిక నిర్మాణం పరిగణలోకి రాకుండా రిజర్వేషన్ కేటాయింపు ఎలా జరిగిందో అర్థం కావడం లేదు. ఈ గ్రామం యూఆర్ కేటగిరీలో ఉండాల్సిందే" అని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

# రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి సాయి చరణ్

- విద్యార్థిని అభినందించిన ఎంఈఓ కాలేరు యాదగిరి



కేసముద్రం,నవంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, పెనుగొండ జడ్పీ హైస్కూల్ కు చెందిన విద్యార్థి ఏ సాయి చరణ్ అక్టోబర్ 19 న డోర్నకల్ బిషప్ గ్రౌండ్ డోర్నకల్ నందు జరిగిన 69వ ఎస్జీఎఫ్ అండర్ 17 బాల బాలికల ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు,కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి తెలిపారు. శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దామల్ల విజయ చందర్ మాట్లాడుతూ..ఎంపికైన విద్యార్థి సాయి చరణ్ నవంబర్ 29 నుండి డిసెంబర్ 1 వరకు డి డి హెచ్ ఎస్ బిషప్ గ్రౌండ్ మహబూబాబాద్ జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన విద్యార్థిని సాయి చరణ్ ను ఎంఈఓ కాలేరు యాదగిరి తోపాటు పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులు అంజయ్య, గురునాథ రావు, హుస్సేన్,వెంకటగిరి, భాస్కర్ ,శ్రీవాసరావు, రవికుమార్ కిషన్, భీముడు,వీరేందర్,భాగ్య లక్ష్మి ఏఏపీసీ చైర్మన్, గ్రామ పెద్దలు అభినందించారు.

# రాష్ట్రంలో మొత్తం రాక్షస పాలన కొనసాగుతుంది

- కాంగ్రెస్ బోగస్ 420 హామీలతో ప్రజలు మోసపోయారు
- స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపించాలి
- సర్వేలు అన్ని మన వైపే ఉన్నాయి



దేవరుప్పుల నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): బతుకమ్మ చీరల పంపిణీలో అంతా మోసమేనని బతుకమ్మ చీరల పేరు మార్చి మన తెలంగాణ సంస్కృతిని దెబ్బ తీసే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తుందని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం దేవురుప్పుల మండల కేంద్రంలోని అక్షర గార్డెన్స్ లో మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం గ్రామ ఇన్చార్జిలకు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలకు ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ బతుకమ్మ చీరల పంపిణీలో అంతా మోసం బతుకమ్మ చీరల పేరు మార్చి మన తెలంగాణ సంస్కృతిని దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కష్ట కాలంలో మన వెంబడి ఉన్నవారే మన వారిని సర్వేలన్నీ మన వైపే ఉన్నాయని బీసిలను మైసం చేసిందే ఈ కాంగ్రెస్ ప్రభుత్వంమని ఒక దుర్మార్గుడి చేతిలో ప్రభుత్వం పడి నాశనం అవుతుందని యూరియా కొరత వచ్చింది అంటే ఈ అసమర్థ ప్రభుత్వ పాలన వల్లనే అని కేసిఆర్ హయంలో రాజు గా బ్రతికిన రైతులు కాంగ్రెస్ పాలనలో పస్థులుండాల్సిన పరిస్థితి వచ్చిందని ప్రతి ఒక్క కార్యకర్తని కలుపుకొని పోయి పని చేయాలి పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాల్సిన అవసరం ఉందని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ముఖ్యమంత్రి అయ్యేది కెసిఆర్ ఏనని గడపగడపకు మన కార్యకర్త తిరిగి ఈ బోగస్ ప్రభుత్వం చేసిన బోగస్ హామీలను వాళ్లకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని ఎవరు కూడా అధైర్య పడొద్దు తొందర్లోనే కమిటీలు వేసి ప్రతి కార్యకర్తకి శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లని ఈ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకం ఇది ఒక మోసపూరితమైనటువంటి పథకం అని అన్నారు. బతుకమ్మ చీరలు బంధు పెట్టి ఇందిరమ్మ చీరలు అని మన ఆడబిడ్డలను మోసం చేసే కుట్ర జరుగుతుందని ఆనాడు కెసిఆర్ అందరికి బతుకమ్మ చీరలు ఇస్తే నేడు ఈ మోసపూరిత కాంగ్రెస్ మహిళా సంఘములో ఉన్న వారికే వారి పేరిట లోన్ తీసుకుని వారికి మాత్రమే ఇస్తుంది ఆ అప్పుకూడా మన ఆడబిడ్డల పైనే పడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీల వల్ల ప్రజలు మోసపోయారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఒక పెద్ద బ్లాక్మెయిలర్ చేతిలో నడవటం చాలా బాధాకరమైన విషయమని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ అడ్డగోలు హామీలు ఇస్తుంది దీనిపట్ల మనం అందరం జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారని రాష్ట్రంలో మొత్తం రాక్షస పాలన కొనసాగుతుందని సరైన పాలన లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయన్నారు. పార్టీ క్యాడర్ యూత్ సోషల్ మీడియా నాయకులు ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మన సత్తాచాటాలని తెలిపారు. ప్రజలు నిరుద్యోగ విద్యార్థులు ఎన్నికల కోసం వేచి చూస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 90 శాతం బీఆర్ఎస్ పార్టీ గెలుపొందుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య ప్రధాన కార్యదర్శి చింత రవి మండల అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రామ్ సింగ్ నాయక్ పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ సీనియర్ నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా, కేంద్ర ప్రభుత్వంపై పోరాడకుండా సర్పంచ్ ఎన్నికలకు వెళ్లడం సిగ్గుచేటు**
**- కాంగ్రెస్, బిజెపి పార్టీల నాటకాలను ఆపి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలి**
**- మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమంలో బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**



హసన్ పర్తి, నవంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య). మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా హన్మకొండ కాకతీయ యూనివర్సిటీ లోని పూలే దంపతుల విగ్రహాలకు వరంగల్ ఉమ్మడి బీసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. దశాబ్ద కాలం క్రితమే మహాత్మా జ్యోతి రావ్ పూలే వెనుకబడిన బలహీన వర్గాల ప్రజలు విద్య, ఉద్యగ, రాజకీయ రంగాలలో సమాన వాటా రావాలని కలలు కన్నారు, వారి ఆశయాలకు అనుకూలంగా జనాభాలో 60శాతానికి ఉన్న బీసీలు మేంమెంతో... మాకు అంత వాటా ఇవ్వాలని పోరాడుతున్న బీసీలకు,ఈ అగ్రవర్ణలకు చెందిన పార్టీలు కనీసం స్పందించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామని ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను కల్పించకుండ, కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయకుండా గతంలో ఉన్న 23 శాతానికి బీసీ రిజర్వేషన్లను 17శాతానికి కుదించి సర్పంచ్ ఎన్నికలకు వెళ్లడం సిగ్గుచేటన్నారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపి పార్టీకి, రిజర్వేషన్లను కల్పించకుండా సర్పంచ్ ఎన్నికలను నిర్వహిస్తూ,రెడ్ల ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం నేర్పే విధంగా బీసీల పోరాటాన్ని ఉధృతం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోడీపై ఒత్తిడి పెంచాలని, డిసెంబర్ మొదటి వారంలో జరగనున్న పార్లమెంట్ సమావేశాలను 243 మంది ఇండియా కూటమి పార్లమెంట్ సభ్యులచే పార్లమెంట్ ను స్తంభింప చేసేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఒప్పించాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో ఆ రెండు పార్టీల ద్వంద వైఖరిని ఎండగడదామని వేణుగోపాల్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీసీ జేఏసీ రాష్ట్ర, జిల్లా నాయకులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్, దాడి మల్లయ్య యాదవ్, డాక్టర్ సంగాని మల్లేశ్వర్, బోనగాని యాదగిరి, బచ్చు ఆనందం,తమ్మేలా శోభరాణి,భీమగాని యాదగిరి,కాసగాని అశోక్ గౌడ్,సమ్మయ్య,బక్కి అవినాష్ పటేల్, తెల్ల సుగుణ, కిషోర్, ప్రమోద, మానస తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

హసన్ పర్తి, నవంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య). గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని వంగపహాడులో మరుపాక అనిత శివ దంపతులు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన 5 లక్షల ఆర్థికసహాయంతో గృహ నిర్మాణాన్ని పూర్తిచేసుకున్నారు. శుక్రవారం వినూత్న రీతిలో ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే నాగరాజుల చిత్రపటాలతో గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు పాల్గొని రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించి కుటుంబ సభ్యులకు వస్త్రాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు కుటుంబ సభ్యులకు వస్త్రాలు అందించి



ఆశీర్వదించారు. గ్రామ ప్రజలతో మాట్లాడిన ఆయన, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు ఇలాంటి కుటుంబాలకు చేరడం ఆనందంగా ఉందన్నారు. తదనంతరం గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా



కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో పథకాలు అమలు చేస్తోంది. ముఖ్యంగా గృహరహితులకు ఇళ్లు కల్పించేందుకు భారీగా నిధులు కేటాయించడం ద్వారా వేలాది కుటుంబాలకి సొంతిల్లు కలనే నిజం అవుతోంది. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంలో నాణ్యతతో పాటు వేగవంతంగా పనులు పూర్తి చేసేలా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలి. లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందించిన సాయం సద్వినియోగం చేసుకొని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలి అన్నారు. అలాగే గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణకు సమగ్ర ప్రణాళికతో పనిచేస్తామని, ప్రతి ఇంటి సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. గృహ ప్రవేశం చేసిన మరుపాక అనిత - శివ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, పిఏసిఎస్ చైర్మన్ రాజేష్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ సముద్రాల మధు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నల్బోలు రవి, మారుతా రవి, రమేష్ రెడ్డి అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దంతాలపల్లి మండలంలో టికెట్ రేసు షురూ

**- బరిలో నిలిచేందుకు ఆశావాహుల విశ్వ ప్రయత్నాలు**



దంతాలపల్లి, నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూలు విడుదలతో గ్రామాల్లో ఒకసారిగా సందడి నెలకొంది. రిజర్వేషన్లు ఖరారు కాగా, గెలుపు గుర్రాలకే టికెట్లు ఇచ్చేందుకు పార్టీల నేతలు అన్వేషిస్తున్నారు. ఆశావాహుల నుండి దరఖాస్తులను స్వీకరించి సర్వే చేసి, సర్పంచ్ స్థానాల అభ్యర్థులను జల్లెడ పట్టే పనిలో నిమగ్నమయ్యారు. దానిలో భాగంగా దంతాలపల్లి మండల కేంద్రంలోని బాలాజీ పంక్షన్ హాల్లో శుక్రవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ అధ్యక్షతన గ్రామ పార్టీ అధ్యక్షులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి 18 గ్రామాలకు గాను బొడ్లాడ మినహా 17 గ్రామాలకు సంబంధించిన సర్పంచ్ బరిలో నిలిచే 59 మంది ఆశవాహుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. కాంగ్రెస్ నాయకుల్లో టికెట్ కోసం పోటీ భారీగా పెరిగింది. పంచాయతీల పరిధిలో 1 నుంచి 8 మంది వరకు పోటీ పడుతుండగా,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటం వల్ల ఆ పార్టీ తరఫున పోటీ చేసేందుకు ఎక్కువ మంది నాయకులు ఆసక్తి చూపుతున్నారు. పదేళ్లపాటు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ నేతలు ఈ దఫా గ్రామ పంచాయతీల నుండి జడ్పిటిసి వరకు అన్ని సీట్లలో పాగా వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రచారాస్త్రాలుగా చేసుకొని విజయ ఢంకా మోగించే విధంగా పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది.

## కేసముద్రం మండలంలో సర్పంచ్ గా 48, వార్డు సభ్యులుగా 42 మంది నామినేషన్ పత్రాలు దాఖలు

కేసముద్రం,నవంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 27న ప్రారంభం కాగా తొలిరోజైన గురువారం 21 మంది సర్పంచ్ గా,నలుగురు వార్డు సభ్యులుగా నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా, శుక్రవారం 27 మంది సర్పంచ్ గా, 38 మంది వార్డు సభ్యులుగా నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు ఎంపీడీవో క్రాంతి తెలిపారు. మండలంలోని 29 గ్రామాలకు 29 సర్పంచులు,254 వార్డు సభ్యులు ఉండగా శుక్రవారం నాటికి 48 మంది సర్పంచ్ గా, 42 మంది వార్డు సభ్యులుగా నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు ఎంపీడీవో క్రాంతి తెలిపారు. కాగా మహమూద్ పట్నం పంచాయతీ ఎన్నికలకు హైకోర్టు స్టే ఇవ్వగా,ఈనెల 28వ తేదీ నాటికి మండలంలోని బేరువాడ, భవాని గడ్డ తండ, చంద్రు తండ, కల్వల, కాట్రపల్లి, కోరుకొండ పల్లి, మర్రి తండాలలో సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో నిలిచేందుకు ఏ ఒక్కరు నామినేషన్ పత్రాలు దాఖలు చేయలేదు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**





లింగాలఘణపురం నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలగణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో శాసన సభ్యులు కడియం శ్రీహరి పాటుగా మాజీ జడ్పీటీసీ సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి ఆనంతరం నెల్లుట్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సింగ రామకృష్ణ కి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ కొల్లూరి శివ కుమార్,మరియు పార్టీ ప్రతినిధులు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

## - మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంపై కాంగ్రెస్ జెండా ఎగురేలా పనిచేద్దాం
## - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేయ్యాలి
## - మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి , కాంగ్రెస్ మండల అధ్యక్షులు,మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్





లింగాలఘణపూర్ నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని లింగాలఘణపురం మాజీ జడ్పీటీసీ గుడి వంశిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కడియం ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని గ్రామాల సర్పంచ్ క్లస్టర్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసం, పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పేదల అభ్యున్నతి లక్ష్యంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం లింగాలఘనపూర్ మండలన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్టుదలతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని, పెట్టుబడి సహాయానికి రైతులకు రైతు భరోసా అందించిందని, గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణంలతోపాటు వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని తెలిపారు, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు గ్రామాల అభివృద్ధికి, పేదల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని ప్రజలకు మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్ పిలుపునిచ్చారు.



# సబ్బండ వర్గాల ను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## - మాజీ మంత్రి రెడ్యా నాయక్



కురవి నవంబర్ 28,మేజర్ న్యూస్ (సూర్య): సబ్బండ వర్గాల ను మోసం చేసిన ప్రభుత్వం.కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి రెడ్యానాయక్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం విధిలేని పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహిస్తుందని ఆయన రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం సీరోల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో స్థానిక సర్పంచ్ ఎన్నికల పై బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి రెడ్యానాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రెడ్యానాయక్ మాట్లాడారు.తప్పని పరిస్థితుల్లో కోర్టు ఆదేశాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చి చావో రేవో తెలుసుకోవాలని పార్టీ గుర్తులు లేని ఎన్నికలు నిర్వహిస్తుందని అన్నారు. ఎంపీటీసీ,జెడ్పీ టీసీ ఎన్నికలు పక్కకు పెట్టి బి సి రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ తుంగలోకి తొక్కి ఎన్నికలు నిర్వహించడం విడ్డూరం గా ఉందని విమర్శించారు.ప్రధాని బడేభాయ్ సి ఎం చోటేభాయి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చేవారని నిజంగా బీ సి లపై ప్రేమ వుంటే ప్రధానిని అభ్యర్థించేవారు ని ఎద్దేవా చేశారు .చిత్తశుద్ధి ఉంటే చేయించిన కులగణన ఎటుపోయిందని ప్రశ్నించారు.మాజీ సి ఎం కెసిఆర్ చేయించిన సమగ్ర సర్వే లో బీ సి లు 51 శాతం లెక్క తేలిందని అన్నారు.గద్దెనెక్కేందుకు కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు.కామారెడ్డి డిక్లరేషన్ సభలో బీ సి లకు 42 శాతం రిజర్వేషన్ ఎటుపోయిందని ఆయన ప్రశ్నించారు.పార్లమెంట్ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తమ గళాన్ని వినిపించక పోవడం తో వారి వైఖరి ఏంటో ప్రజలకు తెలిసి పోయిందని అన్నారు .బూటకపు హామీలు మభ్యపెట్టే మాటలు తప్ప మరేది లేదన్నారు.బీ సి లకు 25శాతం అన్నారు కానీ 17 శాతం లేదంటు తెలివితక్కువ రిజర్వ్షన్ల తో ఎన్నికలు రిజర్వేషన్లు నిర్వహిస్తుందని అన్నారు.ఇచ్చిన హామీలు ఒక్కటీ అమలు కావట్లేదని అన్నారు.బీ సి లకు 20వేలకోట్లు ఎటుపోయినాయో కానీ 20రూపాయలు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.గత ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్లు ఇవ్వలేదని,బీ సి లను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలని అన్నారు . కార్యకర్తలకు ముఖ్య సూచనలు, సలహాలు చేశారు.రానున్న సర్పంచ్ ఎన్నికలలో సీరోల్ మండలంలో గులాబీ జండా ఎగరవేయాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీలో కష్టపడుతున్న ప్రతి ఒక్క నాయకులకు కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని, పార్టీ నిర్ణయించిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించే దిశగా అందరూ కృషి చేయాలని అన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి .బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవి నాయక్ , ఉమ్మడి కురవి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు దొంగలి నర్సయ్య,సీరోల్ మండల బాధ్యులు భోజు నాయక్ తోటరమేశ్,పెద్ది వెంకన్న సీనియర్ నాయకులు మక్కల వెంకన్న నాయిని అనిల్ రెడ్డి మోహన్ నాయక్ జయపాల్ రెడ్డి వంగ మధు,మామిండ్ల వెంకన్నమోహన్ రావు తిరుపతి రెడ్డి జలగం వెంకన్న, పాల్గొన్నారు.

# ప్రధాన పార్టీలకు ఓట్లు అడిగే హక్కు లేదు

## - ఆల్ ఇండియా పార్వడ్ బ్లాక్ పార్టీ జనగామ జిల్లా కన్వీనర్ ఈగం శ్రీనివాస్



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ 28 మేజర్ న్యూస్) జిల్లాలో అభివృద్ధి శూన్యం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే. పాలక వర్గాలు.ప్రధాన ప్రతిపక్షాలు దొందు దొందే.నాయకులకు ప్రజల ఓట్లు కావాలి కమీషన్లు కావాలే కానీ ప్రజల ప్రాణాల మీదకు వచ్చినా ఏ ఒక్క నాయకునికి పట్టింపు లేదు జనగామ ఉస్నాబాద్ రహదారిలో నిత్యం వేలాది మంది ప్రయాణిస్తుంటారు. బ్రిడ్జి కూలి ముచ్చటగా మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఏ ఒక్కరికీ పట్టింపు లేదు. బ్రిడ్జి కట్టిణం అని చెప్పి ప్రజలను ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారా. డబ్బులు నొక్కుతున్నారా. ప్రభుత్వం ఏమి చేస్తున్నట్టు. ఇన్ని లక్షల కోట్ల రూపాయలు అప్పులు చూపిస్తున్నారు ఇందులోంచి ఒక 8 కోట్ల రూపాయలు కేటాయించలేక పోతున్నారా. పత్తి మరియు వడ్లు కొనుగోలు విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. రైతుల గోస వర్ణనాతీతం. ఏ ఒక్క రైతు కూడా మనశ్శాంతిగాలేదు జిల్లాల్లో సానిటరీ. వీధిలైట్లు. రోడ్లు. మోరీలు. హాస్పిటల్ లో వైద్యం. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా సమస్యలు ఉన్నాయి. బూర్జువా పార్టీలను నాయకులను కాకుండా ప్రజా సేవకులను ఎన్నుకోవాలన్నారు.


# బిఆర్ఎస్ కార్యకర్తకు పితృ వియోగం

## - మాజీ ఎమ్మెల్యే పరామర్శ



కురవి నవంబర్ 28,మేజర్ న్యూస్ (సూర్య): మోదుగులగూడెం గ్రామ బి ఆర్ ఎస్ కార్యకర్త వళ్ళపు యాకన్న తండ్రి వళ్ళపు భిక్షం గత కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు.కార్యక్రమం లో బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ యూత్ నాయకులు అయిలి వీరేందర్ గండి రవితేజ కందిపాటి శ్రీను ,దుభాకుల ఉపేందర్ తుపాకుల సత్యనారాయణ ,కందిపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో పాడిగేదె మృతి



దేవరుప్పుల నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): విద్యుత్ ఘాతంతో పాడిగేదె మృతి చెందిన సంఘటన దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధిత రైతు అనగాని రాజు తెలిపిన వివరాల ప్రకారం, పాడిగేదె రోజు లాగానే గడ్డి మేసేందుకు వెళ్లినట్లు పేర్కొన్నారు. అయితే, ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి 1 లక్ష 80 వేల రూపాయల విలువైన పాడిగేదె మృతి చెందిందని, పాలిచ్చే పాడి గేదె మృతి చెందడంతో ఉపాధి కోల్పోయానని వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీల వల్ల ప్రజలు మోసపోయారు

- యూరియా కొరత వచ్చింది అంటే ఈ అసమర్థ ప్రభుత్వ పాలన వల్లనే
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులదే విజయం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పాలకుర్తి నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) రేపు జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.శుక్రవారం పాలకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పాలకుర్తి మండలంలోని గ్రామ ఇంచార్జీలు నాయకుల వారిగా సన్నాహక సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ చీరల పంపిణిలో అంతా మోసం బతుకమ్మ చీరల పేరు మార్చి మన తెలంగాణ సంస్కృతిని దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారు.కష్ట కాలంలో మనవెంబడి ఉన్నవారే మన వారు.సర్వేలన్నీ మన వైపే ఉన్నాయి.బీసిలను మోసం చేసిందే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఈ ప్రభుత్వం ఒక దుర్మార్గుడి చేతిలో పడి నాశనం అవుతుంది.కెసిఆర్ హయంలో రాజు గా బ్రతికిన రైతులు కాంగ్రెస్ పాలనలో పస్థులుండాల్సిన పరిస్థితి వచ్చింది.ఈ మండలంలో ప్రతి ఒక్క కార్యకర్తని కలుపుకొని పోయి పని చేయాలి.పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాల్సిన అవసరం ఉంది.ఎప్పుడు ఎన్నికల వచ్చినా కేసీఆర్ ముఖ్యమంత్రి అని ఆయన అన్నారు.గడపగడపకు మన కార్యకర్త తిరిగి ఈ బోగస్ ప్రభుత్వం చేసిన బోగస్ హామీలను వాళ్లకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయాలని,కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుంది.తొందర్లోనే కమిటీలు వేసి ప్రతి కార్యకర్తకి శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లని ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ఇది ఒక మోసపూరితమైనటువంటి పథకం,బతుకమ్మ చీరలు బంధు పెట్టి ఇందిరమ్మ చీరలు అని మన ఆడబిడ్డలను మోసం చేసే కుట్ర జరుగుతుంది ఆనాడు కెసిఆర్ అందరికి బతుకమ్మ చీరలు ఇస్తే నేడు ఈ మోసపూరిత కాంగ్రెస్ మహిళా సంఘములో ఉన్న వారికే వారి పేరిట లోన్ తీసుకుని వారికి మాత్రమే ఇస్తుంది ఆ అప్పుకూడా మన ఆడబిడ్డల పైనే పడుతుందని అన్నారు.తెలంగాణ లో ఒక పెద్ద బ్లాక్మెయిలర్ చేతిలో ప్రభుత్వం నడవటం చాలా బాధాకరమైన విషయం,రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ అడ్డగోలు హామీలు ఇస్తుంది దీనిపట్ల మనం అందరం జాగ్రత్తగా ఉండాలి.కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారు.రాష్ట్రంలో మొత్తం రాక్షస పాలన కొనసాగుతుంది.. సరైన పాలన లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయన్నారు.పార్టీ క్యాడర్ , యూత్ సోషల్ మీడియా నాయకులు ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మన సత్తాచాటాలి.ప్రజలు , నిరుద్యోగ విద్యార్థులు, ఎన్నికల కోసం వేచి చూస్తున్నారు.ప్రజలు రేవంత్ రెడ్డి పాలనలో చాలా అసమ్మతితో ఉన్నారని వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 90% బీఆర్ఎస్ పార్టీ గెలుపొందుతామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పుల్లూరి అశోక్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రామిరెడ్డి,మాజీ ఎంపీపీనల్ల నాగిరెడ్డి, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు,పాలకుర్తి మండల ఇంచార్జ్ బబ్బురి శ్రీకాంత్ గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్, బానోతు మహేందర్, నాయక్,పార్టీ జిల్లా నాయకులు పాలకుర్తి మండలంలోని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ముఖ్య నాయకులు, గ్రామ ఇంచార్జ్జీలు,మండలంలోని ప్రతి గ్రామ యూత్,సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం మహాసభలకు భారీగా తరలిన కేజీకేఎస్ నాయకులు

- జెండా ఊపి వాహనాలను ప్రారంభించిన గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్

దేవరుప్పుల నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరగనున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహా సభలను విజయవంతం చేయాలని ఉద్దేశంతో దేవరుప్పుల మండలం, పెద్దమడూర్ గ్రామం నుండి కేజీకేఎస్, గౌడ సంఘ నాయకులు భారీగా తరలి వెళ్తున్న సందర్భంగా దేవరుప్పుల మండలం కేంద్రంలో వారి వాహనాలను జండా ఊపి ప్రారంభించిన గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, మద్యం షాపులలో రిజర్వేషన్ పెంచితే ప్రభుత్వానికి లాభం తప్ప నష్టం ఉండదని, కల్లుగీత సొసైటీలకు ఇచ్చినట్లయితే ఆర్థికంగా గీత కార్మికులకు ఉపయోగం జరుగుతుందని, ప్రభుత్వం పునరాలోచించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రమాదానికి గురైన గీతా కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్రేషియా నిధులు వెంటనే విడుదల చేయాలని, వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని, రక్షణ కవచాలను తక్షణమే అందించాలని, 50 ఏండ్లు నిండిన వృత్తిదారుల అందరికీ పెన్షన్, కార్మికులకు ద్విచక్ర వాహనాలను ప్రభుత్వం ఉచితంగా అందించాలని, జీవో 560 ప్రకారం ప్రతి గ్రామంలో తాటి, ఈత చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని, జిల్లా కేంద్రంలో తాటి, ఈత ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, కార్మికులకు రూ.4 వేల పింఛన్ తో పాటు ఎక్స్గ్రేషియాను రూ.10 లక్షల వరకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి మహా సభలకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దమడూర్ గ్రామ గౌడస్తులు కేజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.





# ఇండిపెండెంట్ అభ్యర్థిగా కందుల భాగ్యలక్ష్మి నామినేషన్

- గ్రామాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా! ఆశీర్వదించండి
- అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాల సమర్పణ



లింగాలఘణపురం నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తపల్లి గ్రామం భాగ్యలక్ష్మి గురువారం అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని కందుల భాగ్య తెలిపారు. గ్రామ అభివృద్ధి ఇప్పటికీ నామమాత్రంగానే ఉందని, సర్పంచ్‌గా ఎన్నికైతే అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తానని పేర్కొన్నారు. తాగునీటి శుద్ధి, వీధిదీపాల మరమ్మతులు, కాలువల శుభ్రత, మహిళలు, యువత కోసం నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, రైతుల సమస్యల పరిష్కారం తమ ముఖ్య ప్రాధాన్యతలని వెల్లడించారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

- కండువా కప్పి ఆహ్వానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పెద్దవంగర: నవంబర్ 28: (సూర్య న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి మారారు. శుక్రవారం మండలంలోని రామచంద్ర తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోత్ చంద్రు నాయక్, యూత్ నాయకులు బడావత్ సాదారి, జాటోత్ యాకన్నలు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనకు విసుగుచేంది ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ లో చేరాలని చూస్తున్నారని, స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపియాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రయ్య శర్మ, శ్రీరాం సుధీర్, సునీల్ రెడ్డి, సంజయ్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

# పంతులు పల్లె పాఠశాలలో జిల్లా స్థాయి తనిఖీ



నల్లబెల్లి నవంబర్ 28 సూర్య మేజర్ న్యూస్ నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి పరిధిలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలను జిల్లా స్థాయి ప్రత్యేక బృందం శుక్రవారం తనిఖీ చేసింది. నోడల్ అధికారి వోదెల పార్థసారథి, సభ్యుడు తాటిపెల్లి చైతన్య పాఠశాల హెచ్.ఎం. కర్ణకంటి రాంమూర్తి సమక్షంలో ప్యానల్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. ఉదయం ప్రార్థన నుండి సాయంత్రం వరకు పాఠశాల మొత్తం పనితీరును, ఉపాధ్యాయుల బోధన విధానాలను, విద్యార్థుల ప్రగతిని, మౌలిక సదుపాయాలను, పరిశుభ్రతను సమగ్రంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, లెసన్ ప్లాన్స్, పీరియడ్ ప్లాన్స్, బోధనాభ్యసన సామాగ్రి, రిపోర్ట్లు, ఫార్మాటివ్ -సమ్మేటివ్ పరీక్షా పత్రాలు, పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్, వర్క్‌బుక్స్‌ను కూడా పరిశీలించారు. చదువుతో పాటు విద్యార్థుల ఆటలు, పాటలు, స్కిట్స్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలను గమనించిన అధికారులు పాఠశాల పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇంకా మెరుగుదలకు అవసరమైన సూచనలు, సలహాలు కూడా పాఠశాల సిబ్బందికి అందజేశారు.